www.prajavinikidi.com
RNI.No :TELTEL/2023/85745

విలేకరులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక
తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
8978701613,7013016545

# ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

సంపుటి - 4 సంచిక -03 బుధవారం 15 ఏప్రిల్ 2026 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజీలు -8 వెల - 3/- 01

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

## తెలంగాణలో దళితుల అభ్యున్నతికి పెద్దపీట



### అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**ఎస్సీ, ఎస్టీలకు పదేండ్లలో దక్కని అవకాశాలు కల్పించాం**

**దళితున్ని అధ్యక్షా అనాల్సి వస్తుందని కొందరు అసెంబ్లీకే రావడంలేదు**

**బీజేపీ ప్రతిపాదిత డీలిమిటేషన్‌తో దక్షిణాదికి అన్యాయం**



**హైదరాబాద్ ఏప్రిల్ 14(ప్రజావినికిడి):** ”రక్తం చిందించకుండా శాంతితో యుద్ధాన్ని గెలవొచ్చని మహాత్మాగాంధీ నిరూపిస్తేడ ప్రపంచ దేశాలకు ఆదర్శంగా పరిపాలించడమేలానో నిరూపించింది బీఆర్.అంబేద్కర్డఒకరు దేశానికి స్వాతంత్ర్యం తీసుకొస్తేడ మరొకరు రాజ్యాంగాన్ని రూపొందించి అణగారిన వర్గాలకు దిక్సూచిగా నిలిచారు. గాంధీ పాత్ర ఎంత ఉందో.. దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించడంలో అంబేద్కర్ పాత్ర అంతే ఉంది. ఇద్దరు ఈ దేశానికి రెండు కండ్లు. నేడు ప్రపంచం అంబేద్కర్ ఆలోచనలను అనుసరిస్తోంది. ఆయన ఆశయాలేడ మా ప్రభుత్వ లక్ష్యాలు” అని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అన్నారు. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అధ్యక్షతన హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్ వద్ద నిర్వహించిన వేడుకల్లో పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం సీఎం మాట్లాడుతూ**మిగతా 2లో...**

## మహిళా రిజర్వేషన్ బిల్లుకు మద్దతివ్వండి

**: ఏపీలోని అన్ని పార్టీలకు సీఎం చంద్రబాబు లేఖ**



**అమరావతి ఏప్రిల్ 14(ప్రజావినికిడి):** చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ఉద్దేశించిన 'నారీ శక్తి వందన్ అధినియం'పై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక ముందడుగు వేశారు. ఈ చారిత్రక బిల్లుకు సంపూర్ణ మద్దతు కూడగట్టే లక్ష్యంతో ఆయన రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీల అధ్యక్షులకు, లోక్‌సభ, రాజ్యసభ సభ్యులకు మంగళవారం లేఖ రాశారు. రాబోయే 2029 ఎన్నికల నుంచే ఈ రిజర్వేషన్లు అమల్లోకి తీసుకురావాలన్న**మిగతా 2లో...**

## మోదీకి ట్రంప్ ఫోన్...

### 40 నిమిషాల పాటు సంభాషణ

**ఈ సంవత్సరం వీరిద్దరు ఫోన్‌లో మాట్లాడుకోవడం ఇది మూడోసారి**

**ద్వైపాక్షిక సహకారం సాధించిన పురోగతిపై చర్చించినట్లు వెల్లడి**

**పశ్చిమాసియా ఉద్రిక్తతలు, హర్మూజ్ జలసంధిపై చర్చించామన్న మోదీ**



**న్యూఢిల్లీ ఏప్రిల్ 14(ప్రజావినికిడి):** ప్రధానమంత్రి నరేంద్రమోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ దాదాపు 40 నిమిషాల పాటు ఫోన్‌లో సంభాషించుకున్నారు. ఈ సంవత్సరం వీరిద్దరు ఫోన్‌లో మాట్లాడుకోవడం ఇది మూడోసారి. పశ్చిమాసియాలో ఫిబ్రవరి 28న ఉద్రిక్తతలు ప్రారంభమైనప్పటి నుంచి వారిద్దరు **మిగతా 2లో...**

## బీహార్ కొత్త సిఎం సమ్రాట్ చౌధరీ

**బీహార్ సిఎం పదవికి నితీశ్ రాజీనామా**

**కొత్త సిఎంగా బిజెపికి చెందిన సమ్రాట్ చౌధరీ ఎంపిక**

**నేడు ప్రమాణ స్వీకారం చేయనున్న సమ్రాట్**



## సమ్మె యోచన విరమించండి

**మా తలుపులు తెరిచే ఉన్నాయి**

**ఆర్టీసీ కార్మికులకు మంత్రి పొన్నం వినతి**





## నేడు ఇంటర్ ఫలితాలు విడుదల

**అమరావతి ఏప్రిల్ 14(ప్రజావినికిడి):** ఇంటర్మీడియట్ పబ్లిక్ ఎగ్జామినేషన్స్ 2026 ఫలితాలను బుధవారం నాడు విడుదల చేయనున్నట్లు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వెల్లడించారు. ఉదయం 10:31 గంటలకు విడుదల చేయనున్నట్లు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా తెలిపారు. ప్రథమ, ద్వితీయ సంవత్సర విద్యార్థుల ఫలితాలను అధికారిక వెబ్‌సైట్ **https://resultsbie.ap.gov.in/** ద్వారా తెలుసుకోవచ్చని పేర్కొన్నారు. అలాగే, విద్యార్థులు క్యూలో నిలబడాల్సిన అవసరం లేకుండా 'మన మిత్ర' వాట్సాప్ ద్వారా కూడా ఫలితాలను సెకన్లలో పొందవచ్చని చెప్పారు.**మిగతా 2లో...**



## రేవంత్ రెడ్డి 'బంట్రోతు' వ్యాఖ్యలకు కిషన్ రెడ్డి కౌంటర్

## దళితులపై కాంగ్రెస్ వివక్ష

**ప్రభుత్వ వైఫల్యాలను ప్రతిఘటిస్తాం**

**అంబేద్కర్ అందరివాడు -మహాత్మాగాంధీతో సమానం**

**: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

**తెలంగాణ భవన్‌లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు**




## రెండు బిల్లులు గట్టెక్కేనా...?

**రేపు పార్లమెంటు ముందుకు మహిళా, డీ లిమిటేషన్ బిల్లులు**

**మూడింట రెండొంతుల ఓట్లకు దూరంగా ఎన్‌డిఎ**

**నేడు ఇండియా వేదిక సమావేశం**

**న్యూఢిల్లీ ఏప్రిల్ 14(ప్రజావినికిడి):** మహిళా రిజర్వేషన్, నియోజకవర్గాల పునర్విభజన బిల్లులను పార్లమెంటులో ప్రవేశపెట్టడానికి రంగం సిద్ధమైంది. రేపు (గురువారం) జరగనున్న ప్రత్యేక పార్లమెంటు సమావేశంలో ఈ బిల్లులను కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టనుంది. ఈ మేరకు పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంగళవారం ఎంపీలకు సమాచారం ఇవ్వడంతోపాటు, బిల్లు ప్రతులను వారికి పంపింది. నియోజకవర్గాల పునర్విభజనకు సంబంధించిన బిల్లులోని అంశాల ప్రకారం ప్రస్తుతం లోక్‌సభలో ఉన్న 543 స్థానాలు 850కి చేరనున్నాయి. రాష్ట్రాల్లో 815కు లోక్‌సభ స్థానాలు చేరుతాయని, కేంద్ర పాలిత ప్రాంతాల్లో **మిగతా 2లో...**



# మోదీకి ట్రంప్ ఫోన్...

**మొదటిపేజీ తరువాయి**

మాట్లాడుకోవడం ఇది రెండోసారి. తాజాగా, తనకు ట్రంప్ నుంచి ఫోన్ కాల్ వచ్చిందని ప్రధాని మోదీ 'ఎక్స్' వేదికగా ట్వీట్ చేశారు.

మిత్రుడు, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నుంచి తనకు ఫోన్ కాల్ వచ్చిందని పేర్కొన్నారు. వివిధ రంగాలలో అమెరికా, భారత్ ద్వైపాక్షిక సహకారం సాధించిన గణనీయమైన పురోగతిని సమీక్షించినట్లు తెలిపారు. అన్ని రంగాల్లో ప్రపంచ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడానికి కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. పశ్చిమాసియాలోని పరిస్థితులపై కూడా తమ మధ్య చర్చ జరిగిందని వెల్లడించారు. హార్మూజ్ జలసంధిని తెరిచి ఉంచడం, స్వేచ్ఛగా, సురక్షితంగా నిర్వహించడం ఎంత అవసరమో నొక్కి చెప్పామని మోదీ పేర్కొన్నారు.

కాగా, అమెరికా, ఇరాన్ మధ్య శాంతి చర్చలు విఫలం కావడం, పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు మరింత తీవ్రమైన నేపథ్యంలో వీరిద్దరు మాట్లాడుకోవడం ప్రాధాన్యతను సంతరించుకుంది.

# నేడు ఇంటర్ ఫలితాలు విడుదల

**మొదటిపేజీ తరువాయి**

ఇందుకోసం 95523 00009 నెంబర్‌కు 'హాయ్' అని మెసేజ్ పంపాలని సూచించారు. అనంతరం వారి హాల్‌టికెట్ వివరాలను నమోదు చేసి ఫలితాలు పొందవచ్చని వెల్లడించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మంత్రి శుభాకాంక్షలు తెలియజేస్తూ, 'ఇది మీ సమయం.. మెరుగైన ఫలితాలతో మెరవండి' అని ఆకాంక్షించారు.

# రెండు బిల్లులు గట్టెక్కేనా...?

**మొదటిపేజీ తరువాయి**

35 వరకు పెరిగే అవకాశం ఉందని సమాచారం. నియోజకవర్గాల పునర్విభజన కోసం 2011 జనాభా లెక్కలను కేంద్రం పరిగణనలోకి తీసుకుంది. మహిళా రిజర్వేషన్, నియోజకవర్గాల పునర్విభజనకు సంబంధించి ప్రతిపక్షాల డిమాండ్లను, చేసిన సూచనలను కేంద్రప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోలేదు. ఈ నేపథ్యంలో బిల్లుల ఆమోద ప్రక్రియలో భాగంగా తప్పనిసరిగా చేయాల్సివున్న రాజ్యాంగ సవరణ అంశం ఆసక్తికరంగా మారింది. దీనికోసం రాజ్యాంగ (131వ సవరణ) బిల్లు 2026ను కేంద్ర ప్రభుత్వం తీసుకువస్తోంది. అయితే, ఇది ఆమోదం పొందడానికి అవసరమైన మెజార్టీ మార్కుకు ఎన్‌డిఎ దూరంగా ఉండటమే దీనికి కారణం. రాజ్యాంగంలోని ఆర్టికల్ 368 ప్రకారం రాజ్యాంగ సవరణకు సభలో హాజరై ఓటువేసే సభ్యులలో రెండింట మూడో వంతు మంది మద్దతు తెలపడం తప్పనిసరి. దీని ప్రకారం ప్రస్తుత లోక్‌సభలో 540 మంది సభ్యులుండగా, వీరందరూ హాజరై ఓటు వేస్తే కనీసం 360 ఓట్లు అనుకూలంగా రావాల్సి ఉంది. అయితే, ప్రస్తుతం ఎన్‌డిఎ కూటమికి 293 మంది సభ్యులు మాత్రమే ఉన్నారు. దీంతో అవసరమైన మెజార్టీ మార్కుకు ఎన్‌డిఎ ఎలా చేరుకుంటుందన్నది ఆసక్తికరంగా మారింది. దీంతో బుధవారం జరగనున్న ఇండియా వేదిక సమావేశం ప్రాధాన్యత సంతరించుకుంది. కాంగ్రెస్ అధ్యక్షుడు, రాజ్యసభ ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే నివాసంలో ఈ భేటీ జరగనుంది. బిల్లులో ప్రతిపాదించిన అంశాలపై చర్చించనున్నారు.

### డీలిమిటేషనే అసలు సమస్య

కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన నియోజకవర్గాల పునర్ విభజన బిల్లుపై తీవ్ర స్థాయిలో విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కాంగ్రెస్, డిఎంకె, తృణమూల్ కాంగ్రెస్, వామపక్షాలతో కలిపి మొత్తం 152 మంది ఎంపీలు తీవ్ర అభ్యంతరాలను తెలియజేసినట్లు సమాచారం. ఎన్‌డిఎలో కూడా కొంత అసంతృప్తి కనిపిస్తోంది. మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం కోసం తెలుగుదేశం పార్టీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రంలోని వివిధ రాజకీయ పార్టీల నేతలకు లేఖలు రాశారు. అదే సమయంలో ఆయన పునర్ విభజన బిల్లు అంశాన్ని నామమాత్రంగా కూడా ప్రస్తావించలేదు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల దక్షిణాదికి తీవ్ర నష్టం జరిగే అవకాశం ఉండటంతో ఈ విషయంలో ఆచితూచి వ్యవహరించాలని భావి స్తున్నట్లు సమాచారం. దక్షిణాది రాష్ట్రాలకు భారీ నష్టం జరుగుతుందన్న నేపథ్యంలో 16 మంది ఎంపిలున్న టిడిపితో పాటు వైసిపి కూడా ఎలా వ్యవహరిస్తుందన్నది చర్చనీయాంశంగా మారింది. ఇప్పటి వరకు ఈ రెండు పార్టీలు రాష్ట్రంలో దుమ్మెత్తి పోసుకున్నా కేంద్రంలో మోడీ సర్కారుకు అనుకూలంగా వ్యవహరిస్తున్న సంగతి తెలిసిందే. మరోవైపు తమిళనాడులోని డిఎంకె పార్టీ ఈ బిల్లును తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. దీనికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నిరసనలు చేపడతామని, ద్రవిడ ఉద్యమం నాటి రోజులను గుర్తుకు తీసుకొస్తామని ఆ పార్టీ అధినేత, ముఖ్యమంత్రి స్టాలిన్ హెచ్చరించారు. తృణమూల్ కాంగ్రెస్ నేత డెరిక్ ఓబెరిన్ పునర్విభజన బిల్లుకు ఆమోదం పొందడం కోసమే మహిళా రిజర్వేషన్ బిల్లును కేంద్రం తీసుకొస్తోందని వ్యాఖ్యానించారు. అదే సమయంలో ఈ ప్రక్రియలో పెద్ద ఎత్తున లబ్ధిపొందే అవకాశం ఉన్న ఉత్తరప్రదేశ్‌కు చెందిన సమాజ్‌వాద్ పార్టీ ఎటువంటి వైఖరి తీసుకుంటుందన్నది కూడా ఆసక్తికరంగా మారింది. ఆ పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ 'జనగణన చేయకుండా పునర్విభజన ఎలా చేస్తారు?' అని ప్రశ్నించారు. అదే సమయంలో మహిళా రిజర్వేషన్ బిల్లుకు ఆయన మద్దతు ప్రకటించారు.

# దళితులపై కాంగ్రెస్ వివక్ష

**హైదరాబాద్ ఏప్రిల్ 14(ప్రజావినికిడి):** కాంగ్రెస్ ప్రభుత్వం దళితులను మోసం చేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) విమర్శించారు. దళితులకు ఇచ్చిన హామీలు, ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్, అంబేద్కర్ అభయహస్తం అమలు చేయలేదని చెప్పారు. ప్రభుత్వ వైఫల్యాలను అడుగడుగునా ప్రతిఘటిస్తామని హెచ్చరించారు. మంగళవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి కేటీఆర్ సహా ఇతర నాయకులు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ రాజ్యాంగంలో ఆర్టికల్ 3 లేకపోతే తెలంగాణ రాష్ట్రం లేదన్నారు. గురుకులాలను రాష్ట్ర ప్రభుత్వం సరిగ్గా నిర్వహించలేకపోతోందని చెప్పారు. వాటిలో మరణ మృదంగం మోగుతోందని అన్నారు. ఆహార కల్తీ, ఆత్మహత్యల వల్ల 130 మందికి పైగా విద్యార్థులు మరణించారని గుర్తు చేశారు. అంబేద్కర్‌ను కాంగ్రెస్ రాజకీయ అవసరాలకే వాడుకుందన్నారు. నెహ్రూ, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ కాలంలో ఆయనకు భారతరత్న ఇవ్వలేదని చెప్పారు. కాంగ్రెసేతర



ప్రభుత్వం వచ్చినప్పుడే ఆయనకు ఆ గౌరవం దక్కిందని అన్నారు. పార్లమెంట్ సెంట్రల్ హాల్‌లో ఆయన ఫొటో పెట్టడానికి కూడా కాంగ్రెస్ ఒప్పుకోలేదన్నారు. దళిత బంధు కింద కేసీఆర్ రూ.10 లక్షలు ఇస్తే, అంబేద్కర్ అభయహస్తం కింద రూ.12 లక్షలు ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని చెప్పారు. ఆ పథకాన్ని అమలు చేయకుండా దళితులను, అంబేద్కర్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం అవమానిస్తోందని అన్నారు. నిధులు విడుదల చేయకపోవడం వల్ల ఓవర్సీస్ పథకం కింద విదేశీ విద్యను అభ్యసించే విద్యార్థుల చదువులు మధ్యలోనే ఆగిపోయే పరిస్థితి నెలకొందన్నారు. ఈనెల 27న బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం, జగిత్యాలలో బహిరంగ సభ తర్వాత మే, జూన్‌లో ఎస్సీ, ఎస్టీల కోసం సభలు పెడతామని తెలిపారు. కాంగ్రెస్ హామీలు, వివిధ డిక్లరేషన్ల అమలు కోసం పకడ్బందీగా పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. అంబేద్కర్ కొందరివాడు కాదనీ, అందరివాడనీ, మహాత్మా గాంధీతో సమానమని అన్నారు. జై భీమ్, జై తెలంగాణ, జై కేసీఆర్ అనే నినాదంతో ముందుకు పోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో శాసన మండలి ప్రతిపక్ష నేత మధుసూదనాచారి, మాజీ మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, గంగుల కమలాకర్, వేముల ప్రశాంత్‌రెడ్డి, కొప్పుల ఈశ్వర్, వి శ్రీనివాస్‌గౌడ్, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్‌రెడ్డి, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ చైర్మెన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో దళితులు అభ్యున్నతికి పెద్దపీట

**మొదటిపేజీ తరువాయి**

అంబేద్కర్ రాసిన రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ద్వారానే సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. తెలంగాణ ఉద్యమంలో బడుగు, బలహీన వర్గాలే ముఖ్య పాత్ర పోషించాయన్నారు. పాటతో ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగిసేలా చేసిన గద్దర్, జయ జయహే తెలంగాణ గీతాన్ని రాసిన అందేశ్రీ పాత్రలను మరిచిపోతారని ఎవరైనా అనుకుంటే అది వారి భ్రమే అవుతుందని నొక్కి చెప్పారు. తెలంగాణ ఏర్పడ్డ తర్వాత జరిగిన పదేండ్ల పాలనలో ఎస్సీ, ఎస్టీలకు దక్కని ఎన్నో అవకాశాలు రెండేండ్లలో కల్పించామని పేర్కొన్నారు. ఉప ముఖ్యమంత్రితో పాటు ఐదుగురికి మంత్రి వర్గంలో స్థానం కల్పించామన్నారు. స్పీకర్‌గా, ఎమ్మెల్సీలుగా, విప్‌లుగా, కార్పొరేషన్ చైర్మెన్లుగా పదవులు దక్కాయని వివరించారు. దళిత బిడ్డ స్పీకర్‌గా ఉన్నారని అసెంబ్లీకి రాకుండా కొందరు అవమానిస్తున్నారని విమర్శించారు. ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రులుగా దళితులు ఉండొద్దా అని సీఎం ప్రశ్నించారు. దళితులను అవమానపర్చిన వారే ఒకసారి మైక్ ఇవ్వండి అని అడిగేలా ఈ ప్రభుత్వం చేసిందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుంచి అభివృద్ధిని, సంక్షేమాన్ని ప్రజలకు చేరువ చేశామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. "ప్రభుత్వ హాస్టళ్లలో విద్యార్థులకు కాస్మొటిక్ చార్జీలు 40 శాతం, డైట్ చార్జీలు 200 శాతం పెంచిన ఘనత తమ ప్రభుత్వానిది. కులాల అంతరం తొలగిపోవాలని యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు నిర్మిస్తున్నాం. పేదలకు విద్య అందాలన్న అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తున్నాం. నాణ్యమైన విద్య అందించాలన్న ఆశయంతో తెలంగాణ పబ్లిక్ స్కూళ్లను తీసుకొస్తున్నాం. పేదలకిచ్చిన 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లల్లో ఎక్కువగా దళితులు, గిరిజనులే ఉన్నారు. 67 వేల ఉద్యోగాలిచ్చాం. అందులో 87 శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు లభించాయి. మేం నిరంతరం పనిచేస్తుంటే.. వెనక నుంచి కొందరు కుట్రలు చేసి, గోతులు తవ్వుతున్నారు. అలాంటి వారిని ఆ గోతిలోనే పాతిపెట్టే పని ప్రజలే చేయాలి. పదేండ్ల విధ్వంసాన్ని సరిచేస్తూ ముందుకెళుతున్నాం. పెద్ద పెద్ద ప్రసంగాలు చేసిన నాయకులు ఒక్కసారైనా అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారా ఆలోచించండి. తమ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమంలో కలిసి రండి" అని ప్రజలకు సీఎం విజ్ఞప్తి చేశారు. కేంద్రం ఆదేశాలు పాటించినందుకు దక్షిణాది మూల్యం చెల్లిస్తుంటే చూస్తూ ఊరుకోబోమని స్పష్టం చేశారు.

### డీలిమిటేషన్‌తో దక్షిణాదికి అన్యాయం

బీజేపీ ప్రతిపాదిత డీలిమిటేషన్‌తో ఈ ప్రాంతానికి తీరని అన్యాయం జరుగుతుందని సీఎం ఆందోళన వ్యక్తం చేశారు. 50 శాతం సీట్లు పెంపును విరమించుకోవాలని కేంద్రానికి సూచించారు. ఈ ప్రాంతం నుంచి కేంద్ర మంత్రులుగా ఉన్న వారికి డీలిమిటేషన్ వల్ల జరిగే నష్టం తెలియక పోవడం శోచనీయమన్నారు. మహిళా రిజర్వేషన్ పేరుతో డీలిమిటేషన్ బిల్లును సైతం ఆమోదింపజేసే ప్రయత్నాలను విరమించుకోవాలన్నారు. మంచి పనికి మా ప్రభుత్వం ముందుంటుందన్నారు. పంచాయతీ రాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం చివరి వరకు పోరాడిన యోధుడు అంబేద్కర్ అని అన్నారు. అలాంటి మహనీయున్ని ఇటీవల కొందరు పార్లమెంట్‌లో అవమానిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నాలాంటి వారందరం ఆయన కల్పించిన హక్కులతోనే ఎదిగామని గుర్తు చేశారు. రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ అట్టడుగు వర్గాలందరికీ విద్య అందాలనే అంబేద్కర్ ఆశయాలను కొనసాగించడమే ఆయనకు మనం అందించే అసలైన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ, మందుల సామెల్, ఎమ్మెల్సీలు అద్దంకి దయాకర్, ప్రొఫెసర్ కోదండరామ్, కార్పొరేషన్ చైర్మెన్లు, ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు, రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన దళిత, అంబేద్కర్ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి 'బంట్రోతు' వ్యాఖ్యలకు కిషన్ రెడ్డి కౌంటర్

**తెలుగు ప్రజలను బంట్రోతులుగా చూసిందే కాంగ్రెస్ పార్టీ అని ఆగ్రహం**

**ప్రతి రాష్ట్రంలో 50 శాతం సీట్లు పెంచుతామన్నా రాద్ధాంతం ఏమిటని ప్రశ్న**

**వెంకయ్యనాయుడు, సీపీ రాధాకృష్ణన్ దక్షిణాదివారు కాదా అని ప్రశ్న**

**ఏప్రిల్ 14(ప్రజావినికిడి):** నియోజకవర్గాల పునర్విభజన జరిగితే దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. పునర్విభజన, మహిళా రిజర్వేషన్ బిల్లులపై ఆయన మీడియాతో మాట్లాడుతూ, పునర్విభజన జరిగితే ఇప్పుడు వచ్చిన కేంద్రమంత్రి పదవులు కూడా రాబోవని, బంట్రోతులుగా మారుతారని రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై అసహనం వ్యక్తం చేశారు.

తెలుగు ప్రజలను బంట్రోతులుగా చూసిందే కాంగ్రెస్ పార్టీ అని విమర్శించారు. అంజయ్య, ఇతర ముఖ్యమంత్రులను కాంగ్రెస్ పార్టీ ఎలా అవమానించిందో అందరికీ తెలుసని అన్నారు. జనాభా ప్రాతిపదికన పెంచితే దక్షిణాదికి నష్టమని ఇన్నాళ్లు అన్నారని, ప్రతి రాష్ట్రంలో కనీసం 50 శాతం సీట్లు పెంచుతుంటే కూడా రాద్ధాంతం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దక్షిణాదికి బీజేపీ కీలక పదవులు ఇవ్వలేదని రేవంత్ రెడ్డి చెప్పిన వ్యాఖ్యలపై కిషన్ రెడ్డి స్పందించారు.

ఉపరాష్ట్రపతి పదవులు చేపట్టిన వెంకయ్యనాయుడు, సీపీ రాధాకృష్ణన్ దక్షిణాదివాళ్లు కాదా అని ప్రశ్నించారు. ఎంపీ లక్ష్మణ్ ఉత్తరాదికి వలసపోతారని విమర్శించడం విడ్డూరంగా ఉందని అన్నారు. రాహుల్ గాంధీ ఉత్తరప్రదేశ్ వదిలిపెట్టి కేరళకు రాలేదా అని నిలదీశారు. దక్షిణాది ముఖ్యమంత్రులు ఢిల్లీకి వెళితే రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్ కూడా ఇవ్వడం లేదని ఆరోపించారు. ప్రస్తుతం తెలంగాణ నుంచి రేవంత్ రెడ్డి పంపించే డబ్బుతోనే కాంగ్రెస్ పార్టీ నడుస్తోందని విమర్శించారు.

జనాభా ప్రకారం నియోజకవర్గాల పునర్విభజన చేస్తే దక్షిణాది నష్టపోతుందనే ఆలోచనతో మోదీ రాష్ట్రాలకు కనీసం 50 శాతం సీట్లు పెంపు ప్రతిపాదన తీసుకువచ్చారని తెలిపారు. కానీ గతంలో ఉత్తరాది రాష్ట్రాలకు ఎక్కువ సీట్లు కేటాయించింది కాంగ్రెస్ పార్టీయేనని ఆరోపించారు. ఈసారి జనగణనతో పాటు కులగణన చేస్తున్నట్లు చెప్పారు. దీనికి సమయం తీసుకుంటుందని కిషన్ రెడ్డి అన్నారు.

# మహిళా రిజర్వేషన్ బిల్లుకు మద్దతివ్వండి

**మొదటిపేజీ తరువాయి**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆకాంక్షను అందరూ కలిసికట్టుగా బలపరచాలని తన లేఖలో చంద్రబాబు గట్టిగా విజ్ఞప్తి చేశారు.ఈ నెల 16న పార్లమెంటులో మహిళా రిజర్వేషన్ సవరణ బిల్లును ప్రవేశపెట్టడం భారత ప్రజాస్వామ్య చరిత్రలో ఒక చారిత్రక మైలురాయిగా నిలిచిపోతుందని చంద్రబాబు తన లేఖలో అభిప్రాయపడ్డారు. "మహిళా రిజర్వేషన్ బిల్లుపై విస్తృతంగా చర్చలు జరిగాయి. త్వరితగతిన ఈ చారిత్రక చట్టం అమల్లోకి రావాలన్న ఏకాభిప్రాయం కూడా నాడు వ్యక్తమైంది. ఇందులో భాగంగా 2029లో జరిగే లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల నుంచే మహిళా రిజర్వేషన్లు అమలు కావాలన్న ప్రధాని నరేంద్ర మోదీ గారి ఆకాంక్షకు మనందరం మద్దతు పలుకుదాం" అని ఆయన కోరారు.

ఈ అంశం రాజకీయాలకు అతీతమైనదని, దేశ గౌరవానికి సంబంధించిన విషయమని చంద్రబాబు స్పష్టం చేశారు. "మహిళా రిజర్వేషన్ పై అంతా ఒకే స్వరం వినిపించాలని ఆడబిడ్డల తరుపున బాధ్యతతో ఈ లేఖ రాస్తున్నాను. మన ఇంటి ఆడబిడ్డలను, మన దేశ మహిళలను గౌరవించుకునే ఈ అవకాశాన్ని మనందరం అదృష్టంగా భావిద్దాం. ఈ పవిత్ర ఘట్టంలో భాగస్వామి అయ్యే సందర్భాన్ని ఎవరూ వదులుకోవద్దు" అని ఆయన హితవు పలికారు. ప్రతీ పార్టీ, ప్రతీ ఎంపీ ఈ చారిత్రాత్మక నిర్ణయంలో తమదైన ముద్ర వేయాల్సిన అవసరం ఉందని ఆయన నొక్కిచెప్పారు.

ప్రభుత్వంలో, పరిపాలనలో, చట్టసభల్లో మహిళల భాగస్వామ్యం పెరిగినప్పుడే నిజమైన ప్రగతి సాధ్యమవుతుందని తాను బలంగా విశ్వసిస్తున్నట్లు చంద్రబాబు తెలిపారు. 'నారీ శక్తి వందన్ అధినియమ్' కేవలం మహిళా సాధికారతకే కాకుండా, యావత్ దేశ ఉన్నతికి దోహదపడుతుందని పేర్కొన్నారు. భరతమాతను పూజించే మన దేశంలో, నారీ శక్తికి వందనం పలికే ఈ గొప్ప క్షణాలకు 140 కోట్ల మంది భారతీయులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ చారిత్రాత్మక విజయాన్ని చేకూర్చడంలో ప్రతి ఒక్కరూ సహకరించాలని, ప్రధాని మోదీని, కేంద్ర ప్రభుత్వాన్ని సమష్టిగా బలపరచాలని చంద్రబాబు తన లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు.

---

# బీహార్ కొత్త సిఎంసమ్రాట్ చౌధరీ

**పాట్నా, ఏప్రిల్ 14(ప్రజావినికిడి):**బిహార్ కొత్త ముఖ్యమంత్రిగా సమ్రాట్ చౌధరీ ఎంపికయ్యారు. దాదాపు రెండు దశాబ్దాలు పాటు బిహార్ ముఖ్యమంత్రి పీఠంపై కూర్చున్న నితీష్ కుమార్ మంగళవారం రాజీనామా చేశారు. దీంతో బిహార్‌లో అత్యున్నత పదవిని అధిరోహించనున్న తొలి బీజేపీ నేతగా సమ్రాట్ చౌధరీ నిలిచారు. బిహార్ కొత్త ముఖ్యమంత్రిగా సమ్రాట్ చౌధరీ బుధవారం ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఇప్పటివరకు బిహార్ ఉప ముఖ్యమంత్రిగా ఉన్న 57 ఏళ్ల సమ్రాట్ ఓబీసీ వర్గమైన కుష్వాహా కులానికి చెందినవారు. బిహార్‌లోని ఓబీసీ కులాలలో యాదవుల తర్వాత కుష్వాహా వర్గమే అతి పెద్దది ముఖ్యమంత్రి పదవి నుంచి వైదొలిగిన నితీష్.. కుష్వాహా కులానికి చెందిన వ్యక్తినే తదుపరి సీఎంగా ప్రకటించాలని షరతు విధించినట్టు సమాచారం. నితీష్ సలహా మేరకే బీజేపీ.. సమ్రాట్‌కు సీఎం పీఠం అప్పగించినట్టు తెలుస్తోంది. మధ్యలో కొన్ని సంవత్సరాలు మినహా 2005 నుంచి బీజేపీ, బిహార్ ప్రభుత్వంలో మైనర్ భాగస్వామిగా ఉంటూ వచ్చింది. 20 సంవత్సరాల తర్వాత బీజేపీకి చెందిన నేత బిహార్ సీఎం అయ్యారు. 243 మంది సభ్యులున్న బిహార్ అసెంబ్లీలో నితీష్ కుమార్ పార్టీకి 85 మంది ఎమ్మెల్యేలు ఉండగా, బీజేపీకి 89 మంది ఉన్నారు. కాగా, బిహార్ కొత్త సీఎం అయిన సమ్రాట్ చౌధరీ రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తి . ఆయన మొదట ఆర్జేడీ ద్వారా రాజకీయాల్లోకి ప్రవేశించారు. ఆ తర్వాత జేడీ (యు)లో చేరారు. ఆ తర్వాత బీజేపీలో చేరి కీలక నాయకుడిగా ఎదిగారు. ఈ రకంగా ఆయనకు బిహార్‌లోని మూడు ప్రధాన పార్టీల్లో పని చేసిన అనుభవం ఉంది. దాదాపు రెండు దశాబ్దాల పాటు బిహార్ ముఖ్యమంత్రిగా కొనసాగిన నితీష్ కుమార్ రాజీనామా చేశారు. పట్నాలో తన చివరి కేబినెట్ సమావేశానికి అధ్యక్షత వహించిన అనంతరం ముఖ్యమంత్రి పదవి నుంచి నితీష్ వైదొలిగారు. దీంతో తమ నాయకుడిని ఎన్నుకోవడానికి ఎన్డీయే శాసనసభ పక్షం సమావేశం అయ్యింది. కేంద్ర పరిశీలకుడిగా నియమితుడైన మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఈ సమావేశానికి హాజరు అయినట్లు సమాచారంద

.

# సమ్మె యోచన విరమించండి

**మా తలుపులు తెరిచే ఉన్నాయి**

**ఆర్టీసీ కార్మికులకు మంత్రి పొన్నం వినతి**

**హైదరాబాద్, ఏప్రిల్ 14(ప్రజావినికిడి):** ఆర్టీసీ పరిరక్షణ – ప్రజల ప్రయోజనాల దృష్ట్యా సమ్మె నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కార్మికులకు తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. మంగళవారం హైదరాబాద్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. ఆర్టీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన స్పష్టం చేశారు. చర్చల ద్వారా సమస్యలు పరిష్కరించుకుందామని సంస్థ కార్మికులకు మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు.సమస్యలు చెప్పుకోవడానికి తమ తలుపులు తెరిచే ఉన్నాయి.. ఎవరైనా వచ్చి తమ సమస్యలు చెప్పుకోవచ్చునని ఆర్టీసీ కార్మికులకు మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. ఆర్టీసీ విలీనం, కార్మిక సంఘాల అంశాలు ప్రభుత్వ పరిధిలోనే ఉన్నాయని పేర్కొన్నారు. ఆర్టీసీ విలీనానికి సంబంధించి ఏర్పాటు చేసిన కమిటీ పని చేస్తుందని ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ గుర్తు చేశారు. తమ డిమాండ్ల నెరవేరని పక్షంలో ఏప్రిల్ 22వ తేదీ నుంచి సమ్మెలోకి వెళ్తున్నట్లు ఆర్టీసీ జేఏసీ సోమవారం ప్రకటించింది. 21వ తేదీ అర్ధరాత్రి నుంచి ఆర్టీసీ బస్సులు నిలిపి వేస్తామని స్పష్టం చేసింది. 22వ తేదీ తెల్లవారుజాము నుంచి సమ్మెలోకి వెళ్తామని పేర్కొంది. సోమవారం ఆర్టీసీ క్రాస్ రోడ్డులోని కార్మిక శాఖ కార్యాలయంలో ఆ శాఖ ఉన్నతాధికారులతో ఆర్టీసీ జేఏసీ నేతలు సమావేశమయ్యారు. అనంతరం ఆర్టీసీ జేఏసీ నేతలు మాట్లాడుతూ.. ఈ సమావేశంలో పాల్గొనేందుకు ఆర్టీసీ సంస్థ నుంచి అధికారులు రాలేదని స్పష్టం చేశారు. అయితే ఆర్టీసీ యాజమాన్యం నుంచి లేఖ మాత్రం వచ్చిందన్నారు. కార్మికుల సమస్యలు ప్రభుత్వం పరిధిలో ఉన్నాయని ఈ సందర్భంగా యాజమాన్యం స్పష్టం చేసిందని చెప్పారు. ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనం, కార్మిక సంఘాలకు ఎన్నికలు సహా మరో 30 డిమాండ్లతో సమ్మెకు వెళ్తున్నట్లు ఆర్టీసీ జేఏసీ నేతలు ఈ సందర్భంగా ప్రకటించారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మంగళవారం పైవిధంగా స్పందించారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
బుధవారం 15 ఏప్రిల్ 2026

# ఆర్థిక బలంతో అధికారులను తప్పుదోవ పట్టిస్తున్న బిల్డర్లు..

**బిల్డర్స్ అసోసియేషన్ పేరుతో జోరుగా అక్రమ నిర్మాణాలు..**

**ప్రభుత్వ చట్టాలను ఉల్లంఘిస్తూ నిర్మాణాలు..**

**బిల్డర్లు తీసుకున్న అనుమతులు ఎంత.? నిర్మాణాలు ఎంత.? వాస్తవాలు బహిర్గతం చేయాలి..**

**ప్రభుత్వ ఆదాయానికి కోట్లలో గండి కొడుతున్న బిల్డర్లపై చర్యలేవి.?**

**ఫిర్యాదు చేసిన పత్రికలో కథనాలు వచ్చిన బెదిరింపులకు దిగుతున్న బిల్డర్లు..**

**బిల్డర్లు చేసే అక్రమ నిర్మాణాలపై పూర్తిస్థాయిలో విచారణ చేయించాలి..**

**సికింద్రాబాద్ జోన్ డీసీపీకి దళిత చైతన్య సంఘం పిర్యాదు..**



**సికింద్రాబాద్,(ప్రజావినికిడి):** మున్సిపల్ చట్టాలను ఉల్లంఘిస్తూ, ప్రభుత్వ అధికారులను తప్పుదోవ పట్టిస్తున్న బిల్డర్లపై(భవన నిర్మాణదారులపై)కట్టిన చర్యలు తీసుకోవాలని సికింద్రాబాద్ జోన్ డీసీపీ రక్షితమూర్తికి దళిత చైతన్య సంఘం కోరింది.ఈ మేరకు దళిత చైతన్య సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు ముప్పిడి నవీన్ కుమార్ మాదిగ సోమవారం వారి బృందం మధుసూదన్,బాలకృష్ణలతో డీసీపీని కలిసి లిఖిత పూర్వకంగా పిర్యాదు చేశారు.సికింద్రాబాద్ బిల్డర్స్ అసోసియేషన్ అని పెట్టుకుని జిహెచ్ఎంసి నిబంధనలు అసలు పాటించకుండా ఇష్టానుసారంగా భవన నిర్మాణాలు చేస్తున్నారని,వీళ్లు చేసే నిర్మాణాలు అక్రమం అని సంబంధిత జిహెచ్ఎంసి అధికారులకు ఎవరైనా ఫిర్యాదు చేసిన పత్రికలో కథనాలు రాసిన వారిని బెదిరిస్తున్నారని డీసీపీకి వివరించారు. సికింద్రాబాద్ బిల్డర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్యామ్ సుందర్ అనే వ్యక్తి ఆర్ట్స్ కాలేజ్ రైల్వే స్టేషన్ సమీపంలోని రైల్వే ట్రాక్ కు ఆనుకుని భారీ అక్రమ నిర్మాణమును నిర్మించాడు. జిహెచ్ఎంసి నుండి జీ ప్లస్ టూ అనుమతి తీసుకుని జిహెచ్ఎంసి చట్టానికి వ్యతిరేకంగా భారీ సెల్లార్ తవ్వారు.అలాగే మూడు అంతస్తులు అక్రమంగా, అదనంగా నిర్మించాడు.ఈ అక్రమ భవనంపై స్థానికులు పలుమార్లు జిహెచ్ఎంసి అధికారులకు ఫిర్యాదు చేయగా జిహెచ్ఎంసి అధికారులు స్పందించి ఆ భవనానికి నోటీసులు ఇచ్చి మూడు సార్లు సీజ్ కూడా చేశారు.అయిన ఆ నిర్మాణదారుడు అదేమీ లెక్క చేయకుండా నిర్మాణాన్ని పూర్తిచేసి ఫంక్షన్ హాల్ నిర్మించాడు. ఈ భవనం అక్రమ నిర్మాణం అని తాను జిహెచ్ఎంసి కమిషనర్ కు, సికింద్రాబాద్ జోన్, జోనల్ కమిషనర్ కు ఫిర్యాదు చేయగా సదరు నిర్మారుడు ఆ విషయం తెలుసుకుని ఇతరులతో తనకు ఫోన్ చేపించారు. నేను అతనికి లొంగక పోవడంతో చేసేదేమీ లేక తనపై తప్పుడు ఆరోపణలు చేస్తూ జిహెచ్ఎంసి జోనల్ కార్యాలయంలో, సికింద్రాబాద్ జోన్ డిసిపి కి కూడా పిర్యాదు చేశారని ముప్పిడి తెలిపారు. ఇదే కాకుండా బిల్డర్స్ అసోసియేషన్ పేరుతో ఏర్పాటు చేసిన అసోసియేషన్ లో ఉన్న బిల్డర్లు అందరూ అక్రమ నిర్మాణాలు చేస్తూ ఎవరైనా ఫిర్యాదు చేసిన రిపోర్టర్లు పత్రికలలో కథనాలు రాసిన వాళ్లని బెదిరించడం, భయభ్రాంతులకు గురి చేయడం జరుగుతుందని వాళ్ల మాట వినకుంటే వాళ్లపై పగని పెంచుకొని అక్రమ కేసులు పెడుతున్నారని వివరించారు. బిల్డర్స్ అసోసియేషన్ లో ఉన్న సభ్యుల పూర్తి వివరాలు సేకరించి వాళ్లు తీసుకున్న అనుమతులు ప్రస్తుతం నిర్మాణాల పరిస్థితి పై పూర్తిగా ఎంక్వయిరీ చేసి తప్పుడు ఫిర్యాదు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిసిపిని కోరారు. వెంటనే స్పందించిన డిసిపి జిహెచ్ఎంసి అధికారుల నుండి భవన నిర్మాణ అనుమతుల నకలు తీసుకుని ప్రస్తుత వాటి నిర్మాణ పరిస్థితి తెలుసుకొని కావాలని తప్పుడు ఫిర్యాదు చేసిన వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని తమకు హామీ ఇచ్చారని నవీన్ కుమార్ మాదిగ తెలిపారు.

## ఈ నెల 19న హైదరాబాద్‌లో 'బ్రాహ్మణ వధూ-వరుల పరిచయ వేదిక'

**ప్రజా వినికిడి (మల్కాజిగిరి)** బ్రాహ్మణ సమాజంలోని వధూ-వరులకు సరైన జీవిత భాగస్వామిని వెతుక్కునేందుకు ఒక చక్కని వేదికను ఏర్పాటు చేస్తున్నారు. భవానీ మ్యాట్రిమోనీ (విఎస్ బి అసోసియేట్స్) ఆధ్వర్యంలో ఈ నెల 19వ తేదీ ఆదివారం హైదరాబాద్‌లో ప్రత్యేక పరిచయ వేదిక నిర్వహించనున్నారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు, కాపు కళ్యాణ ఫంక్షన్ హాల్, గీతా నగర్, సఫిల్‌గూడ, మల్కాజిగిరిలో ఏర్పాటు చేశారు. వైదీకి, నియోగి, ద్రావిడ, మధ్వ, శ్రీ వైష్ణవ వంటి అన్ని శాఖల బ్రాహ్మణ వధూ-వరులు. అలాగే మొదటి వివాహం, లేట్ మ్యారేజ్,ద్వితీయ వివాహ సంబంధాల కోసం ఎదురుచూసే వారు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవచ్చు. ఈ కార్యక్రమానికి రిజిస్ట్రేషన్ పూర్తిగా ఉచితమని నిర్వాహకులు తెలిపారు. ఆసక్తి గల వారు ముందుగానే తమ ఫోటో మరియు బయోడేటాను వాట్సాప్ ద్వారా పంపి తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాల కోసం రిజిస్ట్రేషన్ కొరకు 9704656103 లేదా 9533608887 నంబర్లలో సంప్రదించవచ్చని తెలిపారు.

## డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆ మహోన్నత వ్యక్తిత్వానికి మా వినమ్ర నివాళులు

**కేశంపేట మాజీ జడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి**





**షాద్ నగర్,(ప్రజావినికిడి):** రంగారెడ్డి జిల్లా కేశంపేట మండల కేంద్రంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా అందరికీ సమాన అవకాశాలు కల్పించే సమాజ నిర్మాణం కోసం మనమంతా కట్టుబడి పనిచేయాలని పిలుపునిచ్చారు. సామాజిక న్యాయం,సమానత్వం కోసం అంబేద్కర్ స్ఫూర్తితో ముందుకు సాగాలని.అంబేద్కర్ చూపిన మార్గం సమాజానికి ఎల్లప్పుడూ దిశానిర్దేశం చేస్తూనే ఉంటుందని విశాల పేర్కొన్నారు.

## ఈనెల 16 న షాద్ నగర్ డివిజన్ టీఎన్జీవో నూతన కమిటీ ఎన్నిక



**షాద్ నగర్,(ప్రజావినికిడి):** పట్టణంలో గురువారం రోజున షాద్ నగర్ ఎస్ టి ఓ పక్కన ఉన్న పించనర్స్ భవన్లో షాద్ నగర్ డివిజన్ టీఎన్జీవో నూతన కమిటీ ఎన్నిక జరుపబడును.ఈ సమావేశమునకు రంగారెడ్డి జిల్లా టీఎన్జీవో కమిటీ సభ్యులు వస్తున్నారు.అందువలన షాద్ నగర్ డివిజన్ లోని అన్ని శాఖలలో మరియు వివిధ విభాగాలలో పనిచేస్తున్న టిఎన్జీవో సభ్యులందరూ కూడా ఇట్టి సమావేశమునకు హాజరు కావాలని టిఎన్జీవో జనరల్ సెక్రెటరీ జె. శ్రీనివాసులు టిఎన్జీవో వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాసరాజు ప్రకటన ద్వారా టిఎన్జీవో సభ్యులందరికీ తెలియపరచడమైనది.

## అంబేద్కర్ విగ్రహం వద్ద రక్తదాన శిబిరం



**ప్రజావినికిడి, (అంబర్ పేట్):** అంబేద్కర్135వ జయంతి సందర్భంగా కృష్ణా నగర్ లో అంబేద్కర్ విగ్రహం వద్ద రక్తదాన శిబిర కార్యక్రమంలో 42 మంది పాల్గొని అందజేశారు. అదేవిధంగా అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తూ ఈ కార్యక్రమంలో మహేందర్,మాజీ కార్పొరేటర్ లావణ్య దూసరి శ్రీనివాస్,మాజీ కార్పొరేటర్ కన్నా ఉమా రమేష్ యాదవ్ స్థానిక నాయకులు రమేష్,శ్రీధర్, నవీన్, వేణు,భరత్, చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



**హైదరాబాద్,(ప్రజావినికిడి):** సైదాబాద్ ఫ్రెండ్స్ అసోసియేషన్ కమిటీ అధ్యక్షుడు సుభాష్ కాటేకర్, దినేష్ గౌళికర్, అవినాష్ నాయుడు, ధర్మేందర్ సింగ్ ఆధ్వర్యంలో సైదాబాద్ రోడ్డు నందు భారత రాజ్యాంగ నిర్మాత, పేద బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి,తొలి భారత న్యాయశాఖ మాత్యులు, న్యాయవాది,భారతరత్న డా.బి.ఆర్. అంబేద్కర్ గారి 135వ జయంతి వేడుకలను నిర్వహించారు.

## రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడుకోవడమే అంబేద్కర్ కు మనం ఇచ్చే నివాళి



**ప్రజావినికిడి, (హిమాయత్ నగర్):** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ హైదరాబాద్ జిల్లా కౌన్సిల్ ఆధ్వర్యంలో బాబా సాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా హిమాయత్ నగర్ వై జంక్షన్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా స్టాలిన్ మాట్లాడుతూ, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భారతదేశాన్ని సామాజిక పరిస్థితులను లోతుగా సమగ్రంగా విశ్లేషణ చేసి భారత రాజ్యాంగం ద్వారా ఈ దేశ ప్రజలకు కావాల్సిన హక్కులు, అధికారాలు, పరిపాలన పరమైన చట్టాలను రూపొందించడం జరిగింది.స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వంతో కూడిన వ్యవస్థ నిర్మాణం కోసం ప్రజల మధ్యన మానవ సంబంధాల కోసం మెరుగైన సమాజ నిర్మాణం కోసం రాజ్యాంగం రూపకల్పన చేశారని గుర్తు చేశారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నేర్లకంటి శ్రీకాంత్, ముషీరాబాద్ నియోజకవర్గ కార్యదర్శి చెట్టు కింది శ్రీనివాస్, గోషా మహల్ నియోజకవర్గ కన్వీనర్ గ్యార నరేష్,దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర సహాయ కార్యదర్శి జెర్రిపోతుల కుమార్, హైదరాబాద్ జిల్లా కౌన్సిల్ కాశన్న, బొడ్డుపల్లి కిషన్, కళ్యాణ్,జిల్లా నాయకులు రమేష్,రవీందర్, లింగస్వామి, పద్మ,భాను,సిద్దు తదితరులు పాల్గొన్నారు.

## దిశానిర్దేశం చేసిన మహనీయుడు అంబేద్కర్



**ప్రజావినికిడి, (హిమాయత్ నగర్):** భారత దేశం యొక్క దిశానిర్దేశం చేసిన మహనీయుడు బాబాసాహెబ్ అంబేద్కర్ అని ఆమ్ ఆద్మీ పార్టీ లక్ష్మని ఆప్ రాష్ట్ర కన్వీనర్ హేమ సుదర్శన్ జిల్లోజు అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకుని ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ శాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ట్యాంక్ బండ్ వద్ద పార్టీ రాష్ట్ర కన్వీనర్ హేమ జిల్లోజు,రాష్ట్ర వర్కింగ్ కన్వీనర్ బుర్ర రాము గౌడ్, ఆప్ నాయకులు కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా హేమజిల్లోజు మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి దిశానిర్దేశం చేసిన మహనీయుడు బాబాసాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు. ఆయన కల్పించిన రాజ్యాంగ హక్కులు సమాజంలోని అట్టడుగు వర్గాలకు చేరినప్పుడే దేశం నిజమైన అభివృద్ధి సాధిస్తుందన్నారు. విద్య, వైద్యం సామాజిక సమానత్వం కోసం అంబేద్కర్ కన్న కలలను సాకారం చేసే దిశగా ఆమ్ ఆద్మీ పార్టీ నిరంతరం కృషి చేస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర ట్రెజరర్ మహమ్మద్ సోహెబ్, జాయింట్ ట్రెజరర్ జావీద్ షరీఫ్, దర్శనం రమేష్, సలావుద్దీన్, సనోజ్ యాదవ్, రాకేష్ రెడ్డి, బాబూలాల్ పవర్, అజీమ్,శాబాజ్, మూర్తుజా, సత్యనారాయణ రెడ్డి,కొడంగల్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి





**హైదరాబాద్,(ప్రజావినికిడి):** డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలు ట్యాంక్ బండ్ వద్ద ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అంబేద్కర్ విగ్రహానికి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారుఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, డాక్టర్ అంబేద్కర్ భారత రాజ్యాంగ రూపకర్తగా సామాజిక న్యాయం కోసం పోరాడిన మహానుభావుడని, ఆయన చూపిన మార్గం సమానత్వం, విద్య, స్వాభిమానం అనే విలువలపై ఆధారపడి ఉందని పేర్కొన్నారు.ప్రతి ఒక్కరూ ఆయన ఆశయాలను ఆచరించి సమాజ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.అంతేకాకుండా, విద్య ద్వారా మాత్రమే సామాజిక,ఆర్థిక పురోగతి సాధ్యమని, యువత అంబేద్కర్ బాటలో నడిచి ఉన్నత లక్ష్యాలను సాధించాలని అన్నారు.డాక్టర్ అంబేద్కర్ దూరదృష్టి వల్లే భారతదేశం ఒక ప్రజాస్వామ్య, సమానత్వం ఆధారిత దేశంగా ఎదిగిందని,ఆయన చూపిన మార్గంలో నడవాలని, రాజ్యాంగ విలువలను ఆచరణలో పెట్టాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సోషల్ వెల్ఫేర్ అధికారి రామరావు,సంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ కు ఘనంగా నివాళ్లు



**ప్రజావినికిడి, (అంబర్ పేట్):** భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా అంబర పేట నియోజకవర్గం శ్రీ రమణ చౌరస్తా వద్ద ఉన్న వారి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన కంటెస్టెడ్ ఎమ్మెల్యే, న్యాయవాది దేవరుప్పల శ్రీకాంత్ వారితో పాటు ఈ కార్యక్రమంలో ప్రదీప్,అర్షద్ అబ్దుల్,శశిపాల్ హరీష్,శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి ఖేల్ సంసద్ లో భాగంగా

# షాద్‌నగర్ పట్టణ క్రికెట్ ఫైనల్ మ్యాచ్





**షాద్‌నగర్,(ప్రజావినికిడి):** పట్టణంలో గౌరవనీయులు ఎంపీ డీకే అరుణమ్మ ఆధ్వర్యంలో నిర్వహించిన "ప్రధానమంత్రి ఖేల్ సంసద్" మహోత్సవం క్రికెట్ ఫైనల్ మ్యాచ్ ఎంతో ఉత్సాహభరితంగా జరిగింది. ఈ క్రికెట్ ఫైనల్ మ్యాచ్ కు బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రాజ్ భూపాల్ గౌడ్,షాద్‌నగర్ బీజేపీ ఇన్‌ఛార్జ్ అందె బాబయ్య హాజరై క్రీడాకారులను ఉత్సాహపరిచారు.

ఈ క్రీడా పోటీలను నియోజకవర్గ క్రీడల కోఆర్డినేటర్‌గా వంశీ కృష్ణ, షాద్‌నగర్ పట్టణ కోఆర్డినేటర్‌గా రిషికేష్ సమన్వయం చేశారు. వారి పర్యవేక్షణలో పోటీలు క్రమబద్ధంగా నిర్వహించబడ్డాయి. ఫైనల్ మ్యాచ్‌లో పాల్గొన్న జట్లు అత్యుత్తమ ప్రతిభ కనబరచి ఒకరు విజేతగా ఇంకొకరు రన్నర్స్-అప్ గా నిలిచారు, అనంతరం విజేతలుగా నిలిచిన క్రికెట్ జట్టుకు రాజ్ భూపాల్ గౌడ్,అందె బాబయ్య మెడల్స్ ట్రోఫీ ప్రదానం చేశారు పార్లమెంట్ లెవెల్ లో జరిగే క్రికెట్ పోటీల్లో కూడా విజేతలుగా నిలిచి షాద్‌నగర్ పేరును ఖ్యాతిని పెంచాలని వారు కోరుకున్నారు. రన్నర్స్-అప్ జట్టును కూడా అభినందించి వారికి రన్నరప్ కప్ అందజేశారు. ఈ సందర్భంగా రాజ్ భూపాల్ గౌడ్ మాట్లాడుతూ,యువతలో క్రీడా స్ఫూర్తి పెంపొందించేందుకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ప్రధానమంత్రి ఖేల్ సంసద్ కార్యక్రమం ఎంతో ఉపయోగకరమని తెలిపారు. గ్రామీణ స్థాయి నుండి జాతీయ స్థాయి వరకు క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఇటువంటి కార్యక్రమాలు వేదికలుగా నిలుస్తాయని పేర్కొన్నారు. యువత క్రీడల ద్వారా శారీరక దారుఢ్యం పెంపొందించుకోవడంతో పాటు క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవడం,చెడు వ్యసనాలకు దూరంగా ఉండటం వంటివి అలవారుతాయని సూచించారు.

అలాగే స్థానికంగా శ్రీనివాస్ చారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రం ప్రజలకు ఉపశమనం కలిగిస్తుందని,పెరుగుతున్న వేసవి ఉష్ణోగ్రతల మధ్య ఈ చలివేంద్రం అందరికీ చల్లని త్రాగునీరు అందిస్తూ ప్రజల దాహాన్ని తీరుస్తున్నందుకు ఆయనని ప్రత్యేకంగా అభినందించారు.

ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కోశాధికారి అమ్మడపురం నరసింహ,కౌన్సిలర్ ప్యాట అశోక్,ఎం మురళి,శ్రీనివాస్ చారి, సాయిరాం,క్యామ మహేష్, సతీష్,కాసోజు శివ,భాస్కర్ పటేల్ స్థానిక నాయకులు, క్రీడాకారులు,అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మల్లాపూర్ లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు




**సికింద్రాబాద్,(ప్రజావినికిడి):**
అంబేద్కర్ ఆశయాల కోసం నిరంతరం పనిచేయాలి
అంబేద్కర్ భారతదేశ ఒక రాజ్యాంగ నిర్మాత అని, ప్రపంచ మేధావి అని ప్రపంచ దేశాలు గుర్తించాయి
ప్రపంచంలో భారతదేశ రాజ్యాంగం అత్యున్నతమైన రాజ్యాంగం
అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని పూర్తిగా విస్మరిస్తున్న రాజకీయ నాయకులు
అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని తప్పకుండా అమలు చేస్తే భారతదేశము ఎప్పుడో ప్రపంచంలో ముందంజలో ఉండేది ప్రపంచ మేధావి డా. బి.ఆర్. అంబేద్కర్ సేవలు చిరస్మరణీయం,మేడ్చల్ భారత రాజ్యాంగ శిల్పి, సామాజిక న్యాయం కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడు డా.బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు మేడ్చల్ ప్రాంతంలో ఘనంగా నిర్వహించామని మేడ్చల్ జిల్లా బిజెపి కౌన్సిల్ మెంబర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజాప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు అర్పించి నివాళులు ఘటించామని ఆయన తెలిపారు.

ఈ సందర్భంగా మేడ్చల్ జిల్లా బీజేపీ కౌన్సిల్ మెంబర్ సంగిశెట్టి రవీందర్ సాగర్ మాట్లాడుతూ అంబేద్కర్ సేవలను గుర్తుచేశారు. "అంబేద్కర్ కేవలం ఒక వ్యక్తి కాదు, ఒక యుగం. ఆయన రచించిన రాజ్యాంగం ప్రతి భారతీయునికి సమాన హక్కులు కల్పించింది. సామాజిక అసమానతలు తొలగించడానికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయం" అని అన్నారు.

అంబేద్కర్ కేవలం రాజ్యాంగ శిల్పి మాత్రమే కాదు, గొప్ప ఆర్థిక శాస్త్రవేత్త, న్యాయవాది, రచయిత కూడా ఆయన రచనలు ఇప్పటికీ సామాజిక మార్పుకు మార్గదర్శకంగా నిలుస్తున్నాయన్నారు. "అనిహిలేషన్ ఆఫ్ కాస్ట్" వంటి రచనల ద్వారా కుల వ్యవస్థ పై తీవ్ర విమర్శలు చేసి సమాజాన్ని ఆలోచింపజేశారు.

ఈ అంబేద్కర్ జయంతి వేడుకలు ప్రజల్లో కొత్త ఉత్సాహాన్ని నింపాయని, ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టే దిశగా ముందుకు సాగాలని ప్రతి ఒక్కరూ సంకల్పించారన్నారు.

## భారత కార్మిక హక్కుల రూప శిల్పి అంబేద్కర్



**ప్రజావినికిడి, (హిమాయత్ నగర్):** రోజువారీ పని గంటలను 12 నుండి 8 గంటలకు తగ్గించడం, వేతనంతో కూడిన సెలవులు,ప్రసూతి ప్రయోజనాలు, క్యాంటీన్లు,పని భద్రతా చర్యలతో సహా కీలకమైన సంస్కరణలను ప్రవేశపెట్టి,పని పరిస్థితులలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చిన భారత కార్మిక హక్కుల రూపశిల్పి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అని ఏఐటీయూసీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాలరాజ్ తెలిపారు. హైదరాబాద్, హిమాయత్ నగర్, సత్యనారాయణ రెడ్డి భవన్ వద్ద భారత రత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 135 వ జయంతిని ఏఐటీయూసీ, ఏఐవైఎఫ్ లు ఘనంగా నిర్వహించాయి. ఎస్.బాలరాజ్ తోపాటు ఏఐటీయూసీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ యూసఫ్,రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఏం. నరసింహ,రాష్ట్ర కార్యదర్శి బి. వెంకటేశం, హైదరాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి కమతం యాదగిరి, ఏఐవైఎఫ్ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నిర్లేకంటి శ్రీకాంత్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఆర్. బాలకృష్ణ తదితరులు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

## భారత రాజ్యాంగ నిర్మాత "డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్" కు ఘన నివాళులర్పించిన బిఆర్ఎస్ అధ్యక్షులు తోట మహేష్ యాదవ్





**చైతన్యపురి, ప్రజా వినికిడి):** భారత రాజ్యాంగ నిర్మాత,డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా చైతన్యపురి డివిజన్ లో మారుతీనగర్, మున్సిపల్ కాలనీ, అంబేద్కర్ నగర్ కాలనీలో జరిగిన కార్యక్రమాల్లో పాల్గొన్న ముఖ్య అతిథిలుగా పాల్గొన్న చైతన్యపురి డివిజన్ బిఆర్ఎస్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, శివ ప్రకాష్. శంకర్,జలంధర్,వీరబాబు,మహేష్,ఉపేందర్, వెంకన్న,నరేష్, రామస్వామి,వెంకటేశ్వర్లు,ముతయ్య,మల్సూర్,రాజు తదితరులు పాల్గొనడం జరిగింది.

## భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ కు ఘన నివాళులర్పించిన డాక్టర్ ఆలేటి శ్రీనివాస్ గౌడ్



**ఎల్బీనగర్,(ప్రజా వినికిడి):**
భారత రాజ్యాంగ నిర్మాత,ఫాథర్ ఆఫ్ మోడ్రన్ ఇండియా,ప్రపంచ మేధావి, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి ని పురస్కరించుకుని ఆ మహనీయుని సేవలను గుర్తు చేసుకుంటూ ఘన నివాళి అర్పించిన,డాక్టర్ ఆలేటి శ్రీనివాస్ గౌడ్.పవన్ సాయి హాస్పిటల్స్ అధినేత, ఆయన మాట్లాడుతూ, మహోన్నత ఆశయాలతో, సమానత్వమే ఊపిరిగా నవ భారత రాజ్యాంగాన్ని నిర్మించిన మహనీయుడు బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఘన నివాళి అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టీవీఎన్ఎస్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు నరేందర్ మహారాజ్, మరియు బిసి ఉద్యమ నాయకులు,దళిత బహుజన నాయకులు,ఉద్యమకారులు తదితరులు పాల్గొన్నారు.

## షాద్ నగర్ లో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్‌కు

# దళిత సంఘాల ఆధ్వర్యంలో ఘన నివాళి

**నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు**

**హాజరైన మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్,వైస్ చైర్మన్ అందేమోహన్**

**దళిత యువ నాయకుడు జాంగారి రవి ఆధ్వర్యంలో జయంతి సభ**





**షాద్ నగర్, (ప్రజావినికిడి):** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో మహనీయుల జయంతులు వర్ధన్తులు పురస్కరించుకొని నాయకులు ఊకదంపుడు ఉపన్యాసాలు చేయడం కాదని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సూచించిన ఆశయాలను తూచా తప్పకుండా పాటించి చరిత సృష్టించాలని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ "వీర్లపల్లి శంకర్" అన్నారు. భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కు షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్, టిడిపి మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు, మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్,వైస్ చైర్మన్ అందేమోహన్,దళిత నేతలు బాదేపల్లి సిద్ధార్థ,జనార్ధన్, రఘునాయక్,
చెంది తిరుపతి రెడ్డి, కేకే కృష్ణ,మున్సిపల్ కమిషనర్ సునీతారెడ్డి తదితరులు ఘనంగా నివాళు లర్పించారుషాద్ నగర్ కాంగ్రెస్ యువ నాయకుడు,దళిత నేత జంగారి రవి ఆధ్వర్యంలో జరిగిన జయంతి సభలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రసంగిస్తూ..డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా జాతికి ఆయన చేసిన కృషితోపాటు సేవలను ఆయన స్మరించుకున్నారు. అన్ని రంగాల్లో వివక్షారహిత సామాజిక సమానత్వం కోసం వర్ణ,కుల,మత, లింగ బేధాలు లేకుండా భారతదేశ ఔన్నత్యాన్ని నిలిపే దిశగా కృషి చేసిన మహాదార్శనికుడు అంబేద్కర్ అని కేసీఆర్ అభివర్ణించారు. భారత సామాజిక,రాజకీయ,ఆర్థిక, సాంస్కృతిక సంబంధాల్లో మానవీయత ఫరిడవిల్లి, విశ్వనరుడుగా భారత పౌరుడు ఎదిగేందుకు దోహదం చేసేలా రాజ్యాంగాన్ని నిర్మించిన ప్రపంచ మేధావి అంబేద్కర్ అని శంకర్ పేర్కొన్నారు. దేశ ఫెడరల్ వ్యవస్థ బలోపేతానికి అంబేద్కర్ చేసిన కృషి మహోన్నతమైనదని ప్రశంసించారు. దళిత,బహుజన వర్గాల అభ్యున్నతి కోసం..అంబేద్కర్ ఆశయాల సాధన కోసం మొదటి రెండున్నరేళ్ల పాలనలో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం విప్లవాత్మక కార్యాచరణను అమలు చేసిందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ వివరించారు. రాష్ట్రంలో డా.బి. ఆర్.అంబేద్కర్ స్ఫూర్తితో నవ సమాజ నిర్మాణానికి కాంగ్రెస్ పునాది వేస్తుందని,రాష్ట్ర పరిపాలనలో అంబేద్కర్ స్ఫూర్తిని నింపే దిశగా చర్యలు చేపట్టామని తెలిపారు. షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు మాట్లాడుతూ, అంబేద్కర్ ఆశయాలను నిత్యం స్మరించుకుంటూ,వారి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటేందుకు,రేపటి తరాలలో నిత్య చైతన్యం కలిగించేందుకు అందరు సహకరించాలని షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే,టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు బక్కని నర్సింహులు అన్నారు. శతాబ్దాల కాలంగా సామాజిక వివక్షకు గురవుతున్న ఎస్సీ కులాల ఆత్మగౌరవం ద్విగుణీకృతం చెందాలనే లక్ష్యంతో..వారికి టిడిపి ప్రభుత్వ హయాంలో చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు అప్పట్లో 11 జిల్లాల్లో కుల వివక్ష నిర్మూలన కార్యక్రమంపై పర్యటించినట్లు మునుపెన్నడూ లేని విధంగా అందించిన విషయాన్ని ఈ సందర్భంగా బక్కని గుర్తు చేసుకున్నారు. ఎస్సీ,ఎస్టీ సబ్ ప్లాన్ సహా బీసీల ప్రగతి కోసం, మహిళాభ్యున్నతికి నాటి తెలుగుదేశం ప్రభుత్వం కృషి చేసిందని బక్కని తెలిపారు. వాటి కొనసాగింపు ద్వారా మాత్రమే రాష్ట్రంలో బహుజన అభ్యున్నతి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. తద్వారా మాత్రమే మనం అంబేద్కర్‌కు ఘన నివాళి అర్పించిన వారమౌవుతామని మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు స్పష్టం చేశారు. కాంగ్రెస్ గిరిజన విభాగం రాష్ట్ర కోఆర్డినేటర్ రఘునాయక్ మాట్లాడుతూ, దేశంలో రాజ్యాంగాన్ని తొలగించి మనువాద చట్టని చేసేందుకు కేంద్ర ప్రభుత్వం తహతహలాడుతుందని దీనిని మేధావులు అడ్డుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సిపిఎం నేత రాజు నాయక్ మాట్లాడుతూ,


2014లో అధికారం చేపట్టిన మోదీ ప్రభుత్వం గత కొన్నేళ్లుగా ఒక పథకం ప్రకారం రాష్ట్రాల హక్కులు హరిస్తూ,భారత సమాఖ్య స్వరూపాన్ని దెబ్బ తీసి,ఏక కేంద్ర విధానంగా మార్చటానికి ప్రయత్నిస్తున్నదనీ గతంలో ఇందిరాగాంధీ హయాంలో రాష్ట్రాల హక్కులను హరించటానికి ప్రయత్నిస్తే,నాటి ముఖ్యమంత్రులు జ్యోతిబసు, ఎన్.టి. రామారావు,రామకృష్ణ హెగ్డే,ఫరూక్ అబ్దుల్లా,ఇ.కె. నయనార్ వంటి వారు తీవ్రంగా ప్రతిఘటించారన్నారు. ఈ రోజున బీజేపీ ప్రభుత్వం భారత సమాఖ్య విధానంపై దాడులు చేస్తూ, కేంద్ర ఆధిపత్యం చెలాయించాలనే ఆలోచనతో అధికారాలను తన గుప్పిట పెట్టుకోవటానికి చట్టాల్లో మార్పులు, సవరణలు తెస్తుండటం గమనార్హం అన్నారు. టిజేఏసీ చైర్మన్ జనార్ధన్ మాట్లాడుతూ,

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను పాటిస్తూ ఆయన అడుగుజాడలలో నడిచేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురించి కవితను సభలో చదివారు. పట్టణ నాయకుడు చెంది తిరుపతి రెడ్డి మాట్లాడుతూ,

అంబేద్కర్ గొప్ప ప్రపంచ మేధావి అని ఆయన మన దేశంలో పుట్టడం మనకు గర్వకారణం అని తిరుపతిరెడ్డి అన్నారు. 135వ జయంతి వేడుకల నిర్వహణ కమిటీ నాయకుడు జంగారీ రవి మాట్లాడుతూ,ఈ కార్యక్రమ విజయవంతం కోసం వచ్చిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు తదితర దళిత సంఘాలు ప్రజాసంఘాలు తదితర పార్టీల నాయకులకు, మీడియా ప్రతినిధులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# రాజ్యాంగాన్ని కాపాడేది ఎర్రజెండానే

## మూడావత్ గోపి నాయక్ గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు..



**ఎల్బీనగర్,(ప్రజావినికిడి):** భారతదేశంలో అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం వారి హక్కుల సాధన కోసం అహర్నిశలు కృషిచేసి,బడుగు బలహీన వర్గాలు దళితులు సామాజిక ఆర్థిక స్వలంబన విద్యా వంటి విషయాలలోఅభివృద్ధి చెందాలని బాబాసాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రచించారని గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు గోపి నాయక్ అన్నారు. మంగళవారం అంబేద్కర్ జయంతి సందర్భంగా ఎన్టీఆర్ నగర్ లోని బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారుఅనంతరం గోపి నాయక్ మాట్లాడుతూ ఈ దేశంలో కు లోన్మాదం మతోన్మాదం, హింసవాదం అరికట్టడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని అన్నారు. అణగారిన వర్గాలు విద్యా,ఆర్థిక రాజకీయ రంగాలలో అభివృద్ధి చెందకుండా మనువాద సిద్ధాంతాన్ని అవలంబిస్తూ పేద వర్గాలు అభివృద్ధి చెందకుండా కేంద్ర ప్రభుత్వం అడ్డుకుంటుందని అన్నారు. భారత రాజ్యాంగాన్ని కాపాడే శక్తి కేవలం కమ్యూనిస్టులకే ఉందని ఇప్పటికైనా ప్రజలు,అంబేద్కరిస్టులు,సామాజిక కార్యకర్తలు అర్థం చేసుకొని తమ హక్కుల కోసం అంబేద్కర్ ఇచ్చినటువంటి బోధించు, సమీకరించు, పోరాడు అనే నినాదాలను ఆచరించి భవిష్యత్తులో అణగారిన వర్గాలు రాజ్యాధికారం దిశగా పోరాడాలని అన్నారు.దానికి కమ్యూనిస్టు పార్టీ కార్మికకర్షక, దళిత బహుజనులతో కలిసి ఐక్యతతో సామాజిక న్యాయం సాధన కోసం ఎల్లవేళలా పోరాటం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మోహన్ నాయక్ కె అవుజా నాయక్ కె రాము నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు



**ఎల్బీనగర్, (ప్రజావినికిడి):**
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతిని పురస్కరించుకొని దళితసేవా సంఘం శివాజీ యూత్ అసోసియేషన్ ఆద్వర్యంలో ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి కొమ్ము బాబు కొత్తపేట లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారుఆయన దేశానికి చేసిన సేవను కొనియాడారు.అంటరానితనం కుల వివక్షలపై అలుపెరుగని నిరంతర పోరాటం చేసిన మహనీయుడన్నారు.అస్తిత్వ ఉద్యమాలకు దశదిశలను చూపిన స్ఫూర్తి ప్రదాత అని అన్నారు.అణగారిన వర్గాలకు రిజర్వేషన్లు కల్పించిన మహోన్నత్తమైన వ్యక్తి అంబేద్కర్ అన్నారు.భారత రాజ్యాంగ నిర్మాత, భారతీయ నాయకుడు గొప్ప సంఘసంస్కర్త భారతదేశ ఆ మహనీయుని ఆశయ సాధనకై కృషి చేస్తూ ముందుకు వెళ్లాలన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు కొమ్ము మహేష్,చంద్ర మోహన్,జగదీష్,రాంబాబు ,జంగయ్య,సాయి ప్రసాద్,సందీప్,శ్రీనివాస్, శ్రీకాంత్,సత్యనారాయణ, అనిల్,మహేష్,చింటూ, నరసింహా,గిరిబాబు,బాబులు,నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

## అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి -గుంటి లక్ష్మణ్

**ఎల్బీనగర్,(ప్రజావినికిడి):**



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతిని పురస్కరించుకుని ఎల్బీనగర్ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం కమిటీ ట్రస్ట్ చైర్మన్ గుంటి లక్ష్మణ్ ఆధ్వర్యంలో ఎల్బీనగర్ లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వెనుకబడిన బడుగు బలహీన వర్గాలకు అంబేద్కర్ చేసిన సేవలను కొనియాడారు. అనగారిన వర్గాలకు రిజర్వేషన్లు కల్పించిన మహోన్నతమైన వ్యక్తి బిఆర్ అంబేద్కర్ అని సమసమాజ స్థాపనకు కృషిచేసిన అంబేద్కర్ లాంటి మహనీయులను ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు.ఉచిత విద్య వైద్యం పేదలకు అందే వరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.కులనిర్మూలన కొరకు,దళితుల సమస్యల పైన పోరాటం చేసిన మహోన్నతమైన వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు. ప్రజా సమస్యల కోసం శాంతియుతంగా పోరాడే హక్కును రాజ్యాంగం ద్వారా కల్పించారని తెలిపారు.ప్రతి ఒక్కరు అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలోగుంటి జగన్,ఆడాల రమేష్,కొంగర నరసింహ,కొంగర మహేష్,జానీ బాయ్,రాజు గంధమల్ల ,పుట్టల జగదీష్,ప్రకాష్,కిట్టు,యాదయ్యజగన్,రాజేందర్జయంత్ ,సాయి,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# సమానత్వం విద్య న్యాయం స్వాభిమానానికి ఆయన జీవితమే మార్గదర్శకం బికేఆర్



**కుత్బుల్లాపూర్: (ప్రజావినికిడి)** డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకొని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని బహదూర్ పల్లి 294 డివిజన్ దుండిగల్ డివిజన్లోని పలు బస్తీలలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి కార్యక్రమాలలో పాల్గొన్న బికేఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు బొంగునూరి కిషోర్ రెడ్డి.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమానత్వం విద్య న్యాయం స్వాభిమానానికి ఆ మహనీయుని జీవితమే మనందరికీ మార్గదర్శకం ప్రతి ఒక్కరికి సమాన హక్కులు కలగాలని కలలు కన్న మహానుభావుడు మహోన్నతమైన వ్యక్తి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆయన ఆశయాలను ఆచరిద్దాం..సమ సమాజ నిర్మాణానికి కృషి చేద్దాం అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏఆర్ సాదు యాదవ్ కుమార్ యాదవ్ రాహుల్ ప్రవీణ్ ముదిరాజ్ రచ్చ నాయక్ ఆటో యూనియన్ నాయకులు ఎస్.కె యాకూబ్ నవీన్ రెడ్డి యాదగౌడ్ పలు సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఈదులపల్లి గ్రామంలో అంబేద్కర్ జయంతి సందర్బంగా విగ్రహ ఆవిష్కరణ

## అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణలో పాల్గొని నివాళులు అర్పించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి





**షాద్ నగర్,(ప్రజావినికిడి):** రంగారెడ్డి జిల్లా నందిగామ మండలం ఈదులపల్లి గ్రామంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అణగారిన వర్గాల గొంతుక అదేవిదంగా ఆధునిక భారత రాజ్యాంగ నిర్మాత అని ఆయన కేవలం ఒక కులానికో,వర్గానికో పరిమితమైన నాయకుడు కాదని,సమస్త మానవాళి సమానత్వం కోసం పోరాడిన విశ్వమానవుడని,బహుముఖ ప్రజ్ఞాశాలిగా దేశ నిర్మాణంలో ఆయన పాత్ర అద్వితీయమని ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి రెడ్డి అన్నారు. నందిగామ మండలం ఈదులపల్లి గ్రామంలో డా.బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా సర్పంచ్ సులోచన గణేష్ గౌడ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ మహోత్సవంలో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి పాల్గొని వారికి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ, డా.బి.ఆర్ అంబేద్కర్ అపారమైన మేధస్సు,కుల నిర్మూలన పోరాటం,దళితుల మహిళల హక్కుల కోసం ఎంతో చేసిన కృషి చేశారాని,అంటరానితనాన్ని రూపుమాపి,సామాజిక సమానత్వం కోసం జీవితాంతం పోరాడిన ఆయన అణగారిన వర్గాలకు రాజ్యాంగబద్ధమైన హక్కులను కల్పించి,భారతదేశ ప్రగతికి బాటలు వేశారని వారి ఆశయాలను మనమందరం ముందుకు తీసుకెళదామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఈదులపల్లి సర్పంచి సులోచన గణేష్ గౌడ్,ఉపసర్పంచ్ సంధ్య శేఖర్,మోత్కూలగూడ సర్పంచ్ లావణ్య రమేష్,వీర్లపల్లి సర్పంచ్ చిందం పాండు,మామిడి పల్లి సర్పంచ్ హనుమంత్ రెడ్డి,మొదల్లగూడ సర్పంచ్ పెండ్యాల అరుణ రాజు,నాగులపల్లి సర్పంచ్ రాధిక అశోక్ రెడ్డి,మామిడిపల్లి మాజీ ఎంపిటిసి కాట్నే రవీందర్,మాజీ సర్పంచులు రాజుగౌడ్,స్వామి,నర్సిములు,మోత్కూలగూడ ఉపసర్పంచ్ నర్సిములు,మామిడిపల్లి ఉపసర్పంచ్ మామిలపల్లి రాజు,వీర్లపల్లి ఉపసర్పంచ్ నాగయ్య,ఈదులపల్లి మాజీ ఉపసర్పంచ్ గాయత్రీ శ్రీహరి, నాయకులు ముత్యాల నర్సిములు గౌడ్,జయరాం గౌడ్,అశోక్ చారి,అప్సర్ ఖాన్,సత్యనారాయణ,పలు గ్రామాల వార్డు మెంబెర్స శ్రీపాల్ రెడ్డి,కారే శ్రీకాంత్,ప్రభాకర్,కుంటేలా నర్సిమ,పూర్ణ,కుమార స్వామి, అనూష శ్రవణ్ గౌడ్,శ్రీధర్ గౌడ్, హన్మంత్ గౌడ్,వడ్ల మౌనిక ప్రవీణ్,యువనాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ యువతలో నైపుణ్యాభివృద్ధికి ఉచిత శిక్షణలు అభినందనీయం

## ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

### కురుమిద్దలో శిక్షణ పొందిన యువతకు సర్టిఫికెట్ల ప్రదానోత్సవం







**ప్రజావినికిడి,(ఇబ్రహీంపట్నం):**యాచారం మండలం కురుమిద్ద గ్రామంలోని యంబి కర్మెల్ ప్రార్థనా మందిరంలో గత మూడు సంవత్సరాలుగా యువతీ యువకులకు ఉచితంగా అందిస్తున్న స్పోకెన్ ఇంగ్లీష్, కంప్యూటర్ శిక్షణ కార్యక్రమం విజయవంతంగా పూర్తి కావడంతో మంగళవారం సర్టిఫికెట్ల ప్రదానోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మల్ రెడ్డి రంగారెడ్డి శిక్షణ పూర్తి చేసిన అభ్యర్థులకు సర్టిఫికెట్లను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామీణ యువతలో నైపుణ్యాలను పెంపొందించేందుకు ఇటువంటి శిక్షణ కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు.ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఇంగ్లీష్ అలాగే కంప్యూటర్ పరిజ్ఞానం ఎంతో అవసరమని,ఈ శిక్షణతో యువతకు ఉద్యోగ అవకాశాలు మెరుగవుతాయని తెలిపారు.ప్రతి గ్రామంలో ఇలాంటి శిక్షణ కేంద్రాలు ఏర్పాటు కావాలని ఆకాంక్షిస్తూ, ప్రభుత్వ పరంగా అవసరమైన సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నానని చెప్పారు. శిక్షణ పొందిన యువత తమ జీవితాల్లో ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఇలాంటి ఉచిత కంప్యూటర్ శిక్షణలు భవిష్యత్తులో మరిన్ని నిర్వహించాలని సూచించారు. అనంతరం చర్చి పాస్టర్, సంఘస్తులను ఎమ్మెల్యే అభినందించారు. అంతకుముందు అంబేద్కర్ జయంతి సందర్భంగా డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారుఈ కార్యక్రమంలో యాచారం మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు,గ్రామ సర్పంచ్ నీలం శ్రీవిద్య శ్రీరాములు, ఏసిపి కేవీపీ రాజు, సీనియర్ పాస్టర్ రెవరెండ్ జి.డేవిడ్ రాజ్,పాస్టర్ కె.దినాకర్,పాస్టర్ కె.రవీందర్,మాజీ ఉపసర్పంచ్ గోపాలి జోసెఫ్, సంఘం సీనియర్ సభ్యులు కల్లేపల్లి సోమలింగం, పి.పౌలు, జి.లక్ష్మయ్య, జి.రవికుమార్, ఎం.రామచంద్రి, కె.మహేందర్,కె. జాన్,బి.శ్యామ్, పి.రమేష్, టి.కిరణ్, జి.దేవదాస్, జి.కిరణ్, జి.మహేందర్, పి.గణేష్, పి.రమేష్, ఎం.మహేందర్, కె.లాజర్,కె.కృష్ణ, గ్రామ పాలకవర్గ సభ్యులు, సంఘస్తులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు






**వాజేడు, (ప్రజావినికిడి):**
రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను వాజేడు మండలం మురుమూరు గ్రామపంచాయతీ గణపురం (మొట్లగూడెం)గ్రామలో మంగళవారం జయంతి కమిటీ అధ్యక్షులు కుమ్మరి రాంబాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించరు.ఈ వేడుకలకు మురుమూరు గ్రామపంచాయతీ సర్పంచ్ మడకం సుభద్ర ఉపసర్పంచ్ కుంజ సుజాత ముఖ్య అతిథులుగా హాజరైనారు. వేడుకలలో భాగంగా గ్రామ ప్రజలు ప్రజా ప్రతినిధులు అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలతో ఆవిష్కరించారు అనంతరం సర్పంచ్ సుభద్ర బాబాసాహెబ్ అంబేద్కర్ జై భీమ్ జెండాను ఆవిష్కరించి జై భీమ్ నినాధంతో ప్రజలను ఉత్తెజపరుస్తూ ఉపన్యాసించారు. అనంతరం కుమ్మరి రాంబాబు మాట్లాడుతూ, భారతదేశ దశ దిశమార్చిన గొప్ప నేత బాబాసాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు భారతదేశంలో ఆర్బిఐ నిర్మాణం, కార్మిక చట్టాల అమలు,మహిళా రిజర్వేషన్లు బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచన విధానాలే అని గుర్తు చేసారు. ముఖ్యంగా మహిళలు ఈ రోజుల్లో సమాన రాజకీయ హక్కులు పొందగలుగుతున్నారు అంటే కారణం అయన ప్రవేశపెట్టిన హిందూ కోడ్ బిల్ అని అన్నారు.ఆ మహనీయుని ఆలోచన విధానాలను ఉనికిపుచ్చుకొని భారతదేశంలోగల బిసి ఎస్సి ఎస్టీ లు రాజ్యాధికారం వైపు అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు జనగం కేశవరావు, జాడి ప్రభాకర్, కుమ్మరి సరబాబు, సాధనపల్లి మోహన్ రావు, గ్రామస్తులు చిచ్చడి రాఘవులు, జనగం కమల, గట్టుపల్లి పాపారావు, తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు నివాళులర్పించిన బిఆర్ఎస్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి



**చైతన్యపురి,(ప్రజా వినికిడి):**
భారత రాజ్యాంగ నిర్మాత,డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా చైతన్యపురి డివిజన్ లో మారుతీనగర్, మున్సిపల్ కాలనీ, అంబేద్కర్ నగర్ కాలనీలో జరిగిన కార్యక్రమాల్లో పాల్గొన్న ముఖ్య అతిథిలుగా పాల్గొన్న చైతన్యపురి డివిజన్ బిఆర్ఎస్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, మాట్లాడుతూ, అంబేద్కర్ జీవిత లక్ష్యం సమాజంలో సమానత్వం తీసుకురావడం కుల వ్యవస్థను వ్యతిరేకించి అందరికీ సమాన హక్కులు రావాలని పోరాడారు. సమాజంలో ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించడం ద్వారానే గౌరవం దక్కుతుందనే సందేశం సందేశం ఇచ్చారు. అంబేద్కర్ గారి ఆశయాలను మనం పాటిస్తేనే ఘనమైన నివాళులు అని అన్నారు. ఈ కార్యక్రమంలో తోట మహేష్ యాదవ్, శివ ప్రకాష్. శంకర్,జలంధర్, వీరబాబు, మహేష్, ఉపేందర్, వెంకన్న,నరేష్, రామస్వామి,వెంకటేశ్వర్లు, ముతయ్య,మల్సూర్,రాజు తదితరులు పాల్గొనడం జరిగింది.



## ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల రాజ్యాధికార సాధన తోనే

# భారతదేశ పురోగతి చెందుతుంది..

### ఐఎన్టియుసి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఓబీసీ జాతీయ అధ్యక్షులు గూడ ఐలయ్య గౌడ్..

**కుత్బుల్లాపూర్, (ప్రజావినికిడి):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట రోడా మేస్త్రి నగర్ డివిజన్ మాజీ కౌన్సిలర్ కాంగ్రెస్ నాయకురాలు వరమ్మ కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి నీ ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఐఎన్ టియుసి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఓబీసీ జాతీయ అధ్యక్షులు గూడఐలయ్య గౌడ్ భారత దేశ స్వాతంత్ర ఫలాలు ప్రతి ఒక్కరికి అందాలని భారత రాజ్యాంగం నిర్మించి అందించిన భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ అని అన్నారు.ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు రాజ్యాధికారం సాధన తోనే సామాజిక న్యాయం సమసమాజ స్థాపన



ఏర్పడుతుందని అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నేషనల్ దళిత సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు డాక్టర్ బుధాల అమర్ బాబు,సర్వ మానవ హక్కుల సంఘం జాతీయ అధ్యక్షుడు రాజు, సామాజిక కార్యకర్త రవిశంకర్,రేవంత్ రెడ్డి యువసేన సాయి ప్రవీణ్ గౌడ్ నేషనల్ దళిత సంక్షేమ సంఘం యువజన విభాగం అధ్యక్షులు బి.ఆనంద్ బాబు మహిళా నాయకులు సత్యలక్ష్మి,జ్యోతి, సులోచన, జయమ్మ,సిహెచ్ లక్ష్మి,సుశీల తదితరులు పాల్గొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి ఘనంగా జయంతి నివాళులర్పించారు

## పునర్జన్ ఫౌండేషన్ తరపున మజ్జిగ పంపిణీ కేంద్రం ప్రారంభించిన కోలన్ హన్మంత్ రెడ్డి నర్సారెడ్డి భూపతిరెడ్డి

**కుత్బుల్లాపూర్: (ప్రజావినికిడి):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ప్రగతి నగర్‌లోని శ్రీ మంకీస్ చౌరస్తాలో బొమ్ము వెంకటేశ్వర రెడ్డి (తాతి రెడ్డి) ఆధ్వర్యంలో పునర్జన్ ఫౌండేషన్ తరపున మజ్జిగ పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి, మాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి




నర్సారెడ్డి భూపతిరెడ్డి పాల్గొని మజ్జిగ పంపిణీ కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, నిజాంపేట్ సర్కిల్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, కొలన్ జీవన్ రెడ్డి, చిట్ల దివాకర్, రఫియా బేగం, ఇంద్రా,ఆలేటి శ్రీనివాస్, వాసు, మురళి,రమేష్, అంజాద్, అరవింద్,తులసి దాస్,మేడ శ్రీనివాస్, నారాయణ రెడ్డి, సురేందర్ యాదవ్, బిక్కన్ షా, సుబ్బు,మహేష్, మధు,రఫాత్, రమ,గోలి శ్రీనివాస్,వరలక్ష్మి, శ్రీదేవి,రాజి రెడ్డి, లడ్డు,మల్లికార్జున్, రాములు నాయక్, ఆంజనేయ వర్మ తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజలకు ఉచితంగా మజ్జిగ పంపిణీ చేసి వేసవి కాలంలో శరీరానికి చల్లదనం కలిగించేలా సేవ కార్యక్రమం నిర్వహించారు.

## దూసకల్ గ్రామంలో ఘనంగా డాక్టర్ బీ అర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు..

### సామాజిక న్యాయం కోసం అంబేద్కర్ మార్గంలోనే నడవాలి..

**షాద్ నగర్,(ప్రజావినికిడి):** దూసకల్ గ్రామంలో డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ 135 వ జయంతి వేడుకల సందర్భంగా మంగళవారం రోజు ఘనంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఒక్క వర్గానికి మాత్రమే చెందినవారు కాదని సమాజంలోని అన్ని వర్గాల రాజ్యాంగ రూపకర్తగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలకు సమాన హక్కులు కల్పించి ప్రతి పౌరుడికి హక్కు అందించి ప్రజలకు రాజకీయ ప్రతినిత్యం కల్పించిన గొప్ప నాయకుడు అంబేద్కర్ మానవత్వం స్వేచ్ఛ న్యాయం కోసం పోరాడిన మహానుభావుడు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అస్పృశ్యత,కుల వ్యవస్థపై చేసిన పోరాటాన్ని,



దళితులు, మహిళలు, వెనుకబడిన వర్గాల హక్కుల కోసం ఆయన చేసిన కృషిని ఈ సందర్భంగా స్మరించుకుంటారు ఆయన దేశం యువతకు ప్రేరణ కులవివక్ష నిర్మూలనకు మార్గదర్శకం అని ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ జ్యోతిర్మయి.ఉపసర్పంచ్ కుమార్ ముదిరాజ్ సెకరెటరీ ఆరాధన వార్డ్ నెంబర్స్,జ్యోతి కృష్ణయ్య,కావాలి చంద్రమా ఖాజపాష,రాజు మహేష్ నర్సమ్మ అంజి గోవర్ధన్,మాజీ ఎంపీటీసీ యాదయ్య ఆశావర్కర్స్ యాదమ్మ.మౌనిక,మల్లికా సిస్టర్ శ్వేత కమ్మరి లక్ష్మి,ఫౌజ్య,కాంగ్రెస్.పార్టీ అధ్యక్షుడు నజీర్,వాటర్ మెన్ కృష్ణయ్య,కలిసి అంబేద్కర్ కు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలోసర్పంచ్ జ్యోతిర్మయి అంజి ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ర్యాలీ నిర్వహించి ఆయన ఆశయాలను గుర్తు చేస్తున్నారు.

## అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు కంగారు పడొద్దు..

### అధికారులతో సమన్వయం చేసుకుంటూ సహాయం చేయండి..

### బిఆర్ఎస్ ఎల్పి విప్,ఎమ్మెల్యే కెపి.వివేకానంద్




**కుత్బుల్లాపూర్, (ప్రజావినికిడి):** కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద తెలంగాణ ఫైర్ డిజాస్టర్ రెస్పాన్స్ ఎమర్జెన్సీ అలాగే సివిల్ డిఫెన్స్ శాఖ ఆధ్వర్యంలో ఏప్రిల్ 14 నుంచి 20వ తేదీ వరకు నిర్వహించనున్న అగ్నిమాపక శాఖ వారోత్సవాల పోస్టర్ ను బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ఆవిష్కరించారు.ఈ సంధర్భంగా బిఆర్ఎస్ ఎల్పి విప్,ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ, అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు ప్రజలు అగ్నిమాపక శాఖకు పూర్తి సమాచారం అందించాలని, సమాచార అందించడంలో ప్రజలు కంగారు పడకుండా బాధితులకు సహాయం చేసే విధంగా సహాయ సహకారాలు అందించారు.ఈ కార్యక్రమంలో ఫైర్ ఆఫీసర్ శేఖర్ రెడ్డి, ఫైర్ శాఖ సిబ్బంది డి.కరుణాకర్, దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ మేధావి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి జ్ఞాన భాస్వరుడు అంబేద్కర్

### టిపిసిసి ప్రధాన కార్యదర్శి అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త..

**నాగోల్,(ప్రజావినికిడి):** భారతరత్న భారత రాజ్యాంగ నిర్మాత డా:బాబా సాహెబ్ అంబేద్కర్ 135జయంతి సందర్భంగా ఎల్బీనగర్ రింగ్ రోడ్డు వద్ద జరిగిన కార్యక్రమంలో ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ, మహోన్నత ఆశయాలతో, సమానత్వమే ఊపిరిగా నవభారత రాజ్యాంగాన్ని నిర్మించిన మహనీయుడు బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఘన నివాళి అని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎడల రమేష్,జీడి నరసింహ మాదిగ జేఏసీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు నక్క మహేష్,గిరిజన మహాశక్తి రాష్ట్ర అధ్యక్షులు,చందర్ నాయక్,రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.




## రాష్ట్రంలో పెరుగుతున్న ఎండల తీవ్రత

### అప్రమత్తంగా ఉండాలని సీతక్క హెచ్చరిక



**హైదరాబాద్, ఏప్రిల్ 14(ప్రజావినికిడి):** రాష్ట్రంలో ఎండల తీవ్రత విపరీతంగా పెరుగుతోంది. ఉదయం 9 దాటితే బయటకు రావడం కష్టంగా మారింది. ఎండల్లో బయటకు రావొద్దని ప్రజలకు తెలంగాణ మంత్రి సీతక్క సూచించారు. రాష్ట్రంలో తీవ్ర ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మార్గనిర్దేశర చేశారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు బయటకు రావొద్దని పేర్కొన్నారు. ఉదయం 6 గంటల నుంచి 10 గంటల మధ్య పనులు పూర్తి చేసుకోవాలని తెలిపారు. బయటకు వస్తే టోపీ, తలపాగా తప్పనిసరిగా ధరించాలని దిశానిర్దేశం చేశారు. ఎండదెబ్బ ప్రమాదమని.. ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉందని మంత్రి సీతక్క తెలిపారు. అధికారులు గ్రామాలు, పట్టణాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. పంచాయతీ స్థాయిలో తాగునీటి సౌకర్యాలను కల్పించాలని అధికారులకు దిశానిర్దేశర చేశారు. అలాగే, ఉపాధి హామీ కార్మికులకు ప్రత్యేక సూచనలు చేశారు. పనిస్థలాల్లో తాగునీటి వసతి ఏర్పాటు తప్పనిసరని తెలిపారు. ఎండ ఎక్కువగా ఉన్న సమయంలో పని చేసే ప్రాంతాల్లో ఆయా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. కార్మికుల ఆరోగ్యం అత్యంత ముఖ్యమని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు పూలమాలలు వేసి నివాళులు అర్పించిన మైనం రాజేశ్వర్..






**నాగోల్,(ప్రజావినికిడి):** ఎల్బీనగర్ చౌరస్తాలో భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలలో పాల్గొని ఘనంగా నివాళులు అర్పించిన చిత్రాల జగదీష్,మైనం రాజేశ్వర్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అంబేద్కర్ ఆశించిన విధంగా నేడు పాలకులు ప్రజలకు సేవ చేయడం లేదని రాజ్యాంగం ద్వారా కల్పించిన అనేక హక్కులు పాలకులు హరించి వేస్తున్నారని రాజ్యాంగం నేడు ప్రమాదంలో ఉందన్నారు,అందుకు నేటితరం చైతన్యవంతమై పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు, మనువాదం ముసుగులో ప్రజలను తప్పుదోవ పట్టించి ఉచిత పథకాలతో బురిడీ కొట్టించి అధికారంలోకి వస్తున్న పార్టీలు రాజ్యాంగాన్ని కించపరిచే విధంగా చట్టాలు చేస్తున్నాయని తీవ్రంగా విమర్శించారు.

## విదేశీ ఉద్యోగాల పేరుతో మోసాలు

### ముఠా గుట్టురట్టుచేసిన పోలీసులు



**హైదరాబాద్, ఏప్రిల్ 14(ప్రజావినికిడి):** విదేశీ ఉద్యోగాల పేరుతో మోసాలు చేస్తున్న ముఠా గుట్టురట్టు చేశారు . ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ ద్వారా విదేశీ ఉద్యోగాల ప్రచారం చేస్తూ మోసాలకు పాల్పడుతున్నారు కేటుగాళ్లు. ఎటువంటి అనుమతులు లేకుండా ఓవర్సీస్ కన్‌స్టలెన్సీలను నడుపుతూ గ్రీస్, రుమేనియా దేశాల్లో ఉద్యోగాల పేరుతో లక్షలు దండుకుంటున్న ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేశారు. వివరాల్లోకి వెళితే..

విదేశీ ఉద్యోగాల పేరుతో మోసాలకు పాల్పడుతున్న ట్రివియల్ చాప్టర్ సంస్థకు చెందిన నిరుపమ, అరుణ్ రాజ్ లను జూబ్లీహిల్స్ పోలీసులు మంగళవారం అరెస్ట్ చేశారు. గ్రీస్, రొమేనియా ఉద్యోగాల పేరుతో నిరుద్యోగుల నుంచి రూ.50 వేల నుంచి రూ4 లక్షల వరకు వసూలు చేస్తున్నట్లు గుర్తించారు. బాధితులను నమ్మించేందుకు నకిలీ వర్క్ ఆథరైజేషన్ లెటర్ ఇస్తూ మోసం చేస్తున్నారు. లైసెన్స్ లేకుండానే ఓవర్సీస్ కన్‌స్టలెన్సీ నడుపుతున్న ఈ ముఠా.. ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ ద్వారా విదేశీ ఉద్యోగాల ప్రచారం చేస్తూ నిరుద్యోగులను ఆకర్షిస్తున్నారు. ఈ కేసులో మరో 8మంది నిందితులకోసం గాలింపు చర్యలు చేపట్టారు పోలీసులు. ఇప్పటికే కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్ పరిధిలో కూడా ఈ ముఠాపై పలు కేసులు ఉన్నట్లు గుర్తించారు. విదేశాల్లో ఉద్యోగ ఆఫర్లు నకిలీవో, ఒరిజినల్ వో పోర్టల్‌లో ఏజెంట్ల వివరాలు చెక్ చేసుకోవాలని నిరుద్యోగులకు పోలీసులు సూచిస్తున్నారు.

## పోలీస్ వాహనం ఢీకొని ఎఎస్ఐ మృతి

### డ్రైవర్ పరార్‌తో అనుమానాలు

**సంగారెడ ఏప్రిల్ 14(ప్రజావినికిడి):** మానూర్ మండల కేంద్రంలో ఘోరప్రమాదం జరిగింది. ఏఎస్ఐ గోవింద్ నాయక్ ప్రమాదవశాత్తూ మృతిచెందారు. పోలీస్ స్టేషన్ ఎదుట నిలుచున్న అతనిపైకి పోలీస్ వాహనమే దూసుకెళ్లింది. ఏఎస్ఐకి తీవ్రగాయాలు అవ్వగా.. తోటి సిబ్బంది హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో తీవ్రగాయాలతో చికిత్సపొందుతూ గోవింద్ ప్రాణాలు కోల్పోయారు.అయితే, ఏఎస్ఐ మరణం పలు అనుమానాలకు తావిస్తోంది. పోలీస్ వాహనం నడిపిన డ్రైవర్, హోమ్ గార్డ్ రామారావు ఘటన తర్వాత పరారయ్యాడు. దీంతో బాధిత కుటుంబసభ్యులు ప్రమాదంపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. గోవింద్‌పై హోమ్ గార్డు కక్ష పెంచుకుని వాహనంతో ఢీకొట్టి హత్య చేశాడని ఆరోపిస్తున్నారు. ఏఎస్ఐ మృతిపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## అంబేద్కర్ ఆశయాలు ఆచరణీయం..చిరస్మరణీయం..



**నాగోల్,(ప్రజావినికిడి):** భారత రాజ్యాంగ నిర్మాత,ప్రపంచ మేధావి,భారత దేశపు తొలి న్యాయ శాఖ మంత్రి,గొప్ప ఆర్థిక,సామాజిక తత్వవేత్త,బి.ఆర్. అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా మంగళవారం రోజు నాగోల్ లోని సిపిఐ అనుబంధ ప్రజా సంఘాల కార్యాలయం ఎస్. ఏ.డాంగే భవన్ లో ఉదతల మల్లేష్ అధ్యక్షతన జయంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సిపిఐ సీనియర్ నాయకులు బొడ్డుపల్లి చుక్కయ్య హాజరై అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అంబేద్కర్ ఆశించిన విధంగా నేడు పాలకులు ప్రజలకు సేవ చేయడం లేదని రాజ్యాంగం ద్వారా కల్పించిన అనేక హక్కులు పాలకులు హరించు వేస్తున్నారని రాజ్యాంగం నేడు ప్రమాదంలో ఉందన్నారు,అందుకు నేటితరం చైతన్యవంతమై పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు, మనువాదం ముసుగులో ప్రజలను తప్పుదోవ పట్టించి ఉచిత పథకాలతో బురిడీ కొట్టించే అధికారంలోకి వస్తున్న పార్టీలు రాజ్యాంగాన్ని కించపరిచే విధంగా చట్టాలు చేస్తున్నాయని తీవ్రంగా విమర్శించారు. వీటిని ఎదుర్కోవాలంటే రాజ్యాంగం పైన అవగాహన కల్పించుకోవాలి, ముఖ్యంగా నేటితరం రాజ్యాంగం పుస్తకాన్ని చదవాలని,ప్రతి ఇంట్లో రాజ్యాంగం పుస్తకం ఉండాలని పిలుపునిచ్చారు, ఈ యొక్క కార్యక్రమంలో ఎర్రోళ్ల ఉషశ్రీ, కాటేపాక యాదయ్య,బి ప్రభాకర్,ఎండి అహ్మదుల్లా తదితరులు పాల్గొన్నారు.

# యుద్ధోన్మాద మత్తు దిగితేనే.... ప్రపంచ శాంతి !

**ఏప్రిల్ 14(ప్రజావినికిడి):**
నోబెల్ శాంతి బహుమతి కావాలని కోరుకుంటున్న అమెరికా అధ్యక్షుడు ట్రంప్..యుద్ధోన్మాదిగా మారాడు. ఆయనకు తోడుగా ఇజ్రాయల్ ప్రధాని బెంజ్‌మెన్ న ఎతన్యాహు తోడయ్యారు. వీరిద్దరు కలసి ప్రపంచాన్ని అల్లకల్లోలం చేస్తున్న తీరుతో ప్రపంచ దేశాలు దిక్కుతోచని స్థితిలో పడ్డాయి. ఓ రకంగా చెప్పాలంటే అమెరికా ఎంతగా నష్టపోయినా సరే ట్రంప్ మాత్రం యుద్ధాన్ని వీడేది లేదన్న రీతిలో వ్యవహరిస్తున్నారు. చర్చలు విఫలం అయితే దానికి ఎక్కువ బాధ్యత అమెరికాదే. ఎందుకంటే యుద్ధం మొదలు పెట్టిందే వారు. ఇప్పుడు దానికి అణుబూచి రంగు పులిమి ఇరాన్‌ను దెబ్బతీయాలని చూడడం సరికాదు. నిజానికి ప్రపంచదేశాలు ట్రంప్ తీరుపై గళమెత్తాలి. కానీ ఏ దేశం కూడా పెద్దగా పట్టించుకోవడం లేదు. భారత్ కూడా మాటకూడా మాట్లాడడం లేదు. ఎందుకంటే ఇప్పుడు యుద్ధం ముగించకుంటే చమురు మంటలు అన్ని దేశాలను దహించి వేస్తాయి. దీంతో సామాన్య ప్రజలు అల్లాడుతారు. అమెరికా-ఇరాన్ మధ్య శాంతి చర్చలు విఫలమవడంతో పశ్చిమాసియాలో పరిస్థితులు మళ్లీ నివురుగప్పిన నిప్పులా మారాయి. పాకిస్థాన్ వేదికగా జరిగిన ఈ చర్చలు దాదాపు కొలిక్కి వచ్చినట్లే కన్పించినా.. చివరి నిమిషంలో వీటికి బ్రేక్ పడింది. ఇందుకు కారణం అణు కార్యకలాపాల విషయంలో ఏకాభిప్రాయం కుదరకపోవడమేనని తాజాగా తెలిసింది. 20 ఏళ్ల పాటు యురేనియం శుద్ధి నిలిపివేయాలని అమెరికా ప్రతిపాదన పెట్టగా, అందుకు ఇరాన్ నిరాకరించినట్లు సమాచారం. ఈ మేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ అమెరికా మీడియా కథనాలు వెల్లడించాయి. యురేనియం శుద్ధిని ఐదేళ్ల పాటు మాత్రమే నిలిపివేస్తామని టెహ్రాన్ చెప్పినట్లు సదరు కథనాలు పేర్కొన్నాయి. ఇందుకు అగ్రరాజ్యం సమ్మతించకపోవడంతోనే చర్చలు ఆగిపోయినట్లు తెలిపాయి. వాస్తవానికి టెహ్రాన్ శాశ్వతంగా యురేనియం శుద్ధిని నిలిపివేయాలని ట్రంప్ యంత్రాంగం ముందునుంచీ డిమాండ్ చేసింది. కానీ చర్చల సమయంలో దాన్ని 20 ఏళ్లకు తగ్గించడం గమనార్హం. అయితే ఈ పీటముడి ఇలాగే ఉంటుందా...అమెరికా మళ్లీ యుద్ధానికి కాలుదువ్వుతుందా అన్న ఆందోళన ప్రపంచ దేశాలను కలచివేస్తోంది. 1979 ఇస్లామిక్ విప్లవం తర్వాత అమెరికా-ఇరాన్ మధ్య ఈ స్థాయిలో అత్యున్నత స్థాయి సమావేశం జరగడం మళ్లీ ఇప్పుడే. ఇస్లామాబాద్‌లో జరిగిన ఈ భేటీలో అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ ఘాలిబఫ్ సహా ఇరుదేశాలకు చెందిన పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. దాదాపు 20 గంటల పాటు ఈ చర్చలు సాగాయి. 80శాతం అంశాల్లో ఏకాభిప్రాయం కుదిరింది. ఒప్పందం దాదాపు కుదిరినట్లుగానే కన్పించింది. కానీ, కాసేపటికే అవి విఫలమయ్యాయని పాక్ ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. అయితే, ఈ చర్చలు పూర్తిగా నిలిచిపోలేదని, రెండోదశ ముఖాముఖి భేటీకి ఇరుదేశాలు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. అటు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కూడా ఇదే విషయాన్ని సూచనప్రాయంగా



వెల్లడించారు. డీల్ కుదుర్చుకునేందుకు తాము సుముఖంగానే ఉన్నామని ఇరాన్ తమతో చెప్పినట్లు తెలిపారు. ఈ చర్చలు సాఫీగా సాగేలా పట్టువిడుపులు ఉండాల్సిందే. దెబ్బతిన్న ఇరాన్ పునరుద్దరణకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి. ఎందుకంటే చమురు సంక్షోభంముదరకుండా చూసుకోవాలి. ఇప్పటికే బ్యారెట్ ధర 113 డాలర్లకు చేరింది. ఇది ఆయా దేశాలపై మోయలేని భారం చూపనుంది. అందుకే పశ్చిమాసియా ఉద్రిక్తతలతో ప్రపంచం ఇంధన సంక్షోభంలో చిక్కుకుపోయింది దాంతో రానున్న వారాల్లో చమురు ధరలు గరిష్ఠ స్థాయికి చేరే అవకాశం ఉందని అమెరికా ఇంధన శాఖ మంత్రి క్రిస్‌రైట్ కూడా హెచ్చరించారు. ర్మూజ్‌లో నౌకల రాకపోకలు మొదలైనా.. రవాణా మునుపటి స్థాయికి చేరేవరకు ఈ మోత ఉంటుందని హెచ్చరించారు. ర్మూజ్ లో నౌకల రాకపోకలు గణనీయస్థాయిలో పెరిగే వరకు ఇంధన ధరల అధికంగా ఉండొచ్చు. పెరుగుతూనే ఉండొచ్చు .కూడా ము÷ఎద్ధం ముగిస్తే తప్ప చమురు ధరలు తగ్గొచ్చని అందరూ అంచనా వేస్తున్నారు. ఇక నవంబర్‌లో జరగనున్న మిడ్‌టర్మ్ ఎన్నికల వరకు ఇంధన ధరలు ఎక్కువగానే ఉండొచ్చని ఇటీవల అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కూడా సూచనప్రాయంగా వెల్లడించారు. ఇరాన్ యుద్ధం నేపథ్యంలో మార్చి నెలలో గల్ఫ్ దేశాల నుంచి చమురు ఉత్పత్తి భారీగా తగ్గిందని ఒపెక్ విడుదల చేసిన డేటా ప్రకారం వెల్లడవుతోంది. ఇరాక్‌లో దాదాపు 61శాతం మేర ఉత్పత్తి తగ్గింది. ఫిబ్రవరిలో రోజుకు 4.2 మిలియన్ బ్యారెళ్ల నుంచి మార్చిలో రోజుకు 1.6 మిలియన్ బ్యారెళ్లకు పడిపోయింది. కువైట్‌లో 53శాతం, యూఏఈలో 44 శాతం, సౌదీ అరేబియా 23 శాతం ఉత్పత్తి తగ్గిపోయింది. ఇక చమురు సరఫరాలో కీలకమైన పైప్‌లైన్ ఇరాన్ దాడుల్లో దెబ్బతినడంతో రోజూవారీ 7 మిలియన్ల బ్యారెళ్ల నుంచి 7 లక్షల బ్యారెళ్లకు పడిపోయిందని సౌదీ మీడియా వెల్లడించింది. మొత్తంగా ఒపెక్ దేశాలు చేసే ఉత్పత్తి 27 శాతం మేర కుంగింది. ఇదిలాఉంటే.. ర్మూజ్ జలసంధిని దిగ్బంధించాలన్న అగ్రరాజ్యం అమెరికా నిర్ణయాన్ని చైనా తీవ్రంగా తప్పుబట్టింది. జలసంధిలో తమ నౌకల కార్యకలాపాలు కొనసాగుతున్నాయని వెల్లడించింది. అందుకు తగ్గట్టే ట్రంప్ హెచ్చరికలను పట్టించుకోకుండా.. అమెరికా ఆంక్షలున్న చైనా ట్యాంకర్ హర్మూజ్‌ను దాటింది. మరిప్పుడు దీనిపై యూఎస్ నౌకాదళం ఎలా స్పందిస్తుందో తెలియాల్సి ఉంది. మొత్తంగా ఈ దోబూచులాట ఆగాలి. చమురు దేశాలు స్వేచ్ఛగా వాణిజ్యం చేసుకునే స్థితి రావాలి. అప్పుడే ప్రపంచంలో శాంతి వస్తుంది. ట్రంప్ కూడా మూర్ఖంగా ముందుకు వెళ్లకుండా ప్రపంచశాంతికి కట్టుబడి ఉండాలి.

# నోయిడా అల్లర్ల వెనక పాక్ హస్తం

**అల్లర్లకు పాల్పడ్డ 300 మంది కార్మికుల అరెస్టు -యూపి కార్మిక శాఖ మంత్రి అనిల్ రాజ్‌భర్ వెల్లడి**

**లక్నో, ఏప్రిల్ 14(ప్రజావినికిడి):**
నోయిడాలోని పలు ప్రాంతాల్లో హింసాత్మక ఘటనలకు పాల్పడిన 300 మంది కార్మికులను పోలీసులు అరెస్టు చేశారు. మరో 100 మందిని విచారణ నిమిత్తం అదుపులోకి తీసుకున్నారు. వేతనాల పెంపు, 8 గంటల పని కోసం సోమవారం కార్మికులు చేపట్టిన నిరసన హింసాత్మకంగా మారింది. నోయిడాలోని ఫేజ్-2, సెక్టార్ 60, సెక్టార్ 62, సెక్టార్ 84 సహా పలు ప్రాంతాల్లో కార్మికులు ఆందోళనకు దిగారు. పలు వాహనాలను తగులపెట్టి.. భద్రతా సిబ్బందిపై రాళ్లు రువ్వారు. జాతీయ రహదారి -9 సహా పలు రోడ్లను దిగ్బంధించారు. దీంతో నోయిడా- ఢిల్లీ సరిహద్దుల్లో తీవ్ర ట్రాఫిక్ సమస్య తలెత్తెంది. నిరసనకారులను చెదరగొట్టేందుకు పోలీసులు బాష్పవాయువులు సైతం ప్రయోగించారు. అయితే, కార్మికుల హింసాత్మక ఘటనలపై ఉత్తర ప్రదేశ్ కార్మిక శాఖ మంత్రి అనిల్ రాజ్‌భర్ స్పందించారు. దాడిని పక్కా ప్రణాళిక ప్రకారం చేసిన హింసగా అభివర్ణించారు. పాకిస్థాన్ ఉగ్రవాదులతో సంబంధాలున్నాయనే ఆరోపణలపై ఇటీవల నోయిడా, మీరట్‌లలో నలుగురు అనుమానితులు అరెస్టయిన విషయాన్ని ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేశారు. నిన్నటి దాడికి



పాకిస్థాన్‌తో సంబంధం ఉందేమోనని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. ఆ కోణంలో అధికారులు దర్యాప్తు చేస్తున్నారని పేర్కొన్నారు. అస్థిరతను సృష్టించే ఉద్దేశంతోనే ఈ ఘటన జరిగి ఉండొచ్చని ప్రాథమిక విచారణలో తేలిందని మంత్రి రాజ్‌భర్ చెప్పారు. రాష్ట్రంలో అస్థిరతను సృష్టించేందుకు దేశ వ్యతిరేక శక్తులు ప్రయత్నిస్తున్నాయని మంత్రి ఆరోపించారు. ముజఫర్‌నగర్‌లో ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ కార్యక్రమానికి అంతరాయం కలిగించే కుట్రలో భాగంగానే ఈ అల్లర్లు జరిగి ఉండొచ్చని అనుమానం వ్యక్తం చేశారు. కార్మికులు ప్రశాంతంగా ఉండాలని, రెచ్చగొట్టే చర్యలకు, తప్పుడు సమాచారానికి ప్రభావితం కాకూడదని విజ్ఞప్తి చేశారు. కార్మికుల సమస్యలు వినేందుకు ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన హామీ ఇచ్చారు. మరోవైపు ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఉన్నతాధికారులు నోయిడాకు చేరుకుని కార్మికులతో సంప్రదింపులు జరుపుతున్నారని మంత్రి రాజ్ భర్ తెలిపారు.

# అంబేడ్కర్‌కు మోడీ నివాళులు

## దేశ నిర్మాణాంలో అంబేడ్కర్ కృషి అపూర్వమని వెల్లడి

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 14(ప్రజావినికిడి):**
డాక్టర్ భీమ్ రావ్ రాంజీ అంబేడ్కర్ 135వ జయంతి సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ నివాళులు అర్పించారు. దేశ నిర్మాణంలో అంబేడ్కర్ కృషి స్పూర్తిదాయకమని కొనియాడారు. న్యాయబద్ధమైన, ప్రగతిశీల సమాజాన్ని నిర్మించేందుకు బాబాసాహెబ్ జీవితం, కృషి తరతరాలకు స్పూర్తినిస్తున్నాయని ప్రశంసించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. 'డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు. దేశ నిర్మాణ దిశగా ఆయన చేసిన కృషి ఎంతో స్పూర్తిదాయకం. ఒక న్యాయబద్ధమైన, ప్రగతిశీల సమాజాన్ని నిర్మించేందుకు ఆయన జీవితం, కృషి తరతరాలకు స్పూర్తినిస్తూనే ఉన్నాయి' అని ట్వీట్ చేశారు.మరోవైపు అంబేడ్కర్ జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా పలువురు ప్రముఖులు నివాళులు అర్పించారు. ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్, తెలంగాణ సిఎం రేవంత్,మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సహా వివిధ రాష్ట్రా ప్రముఖ నేతలు నివాళులు అర్పించారు. దేశం కోసం ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. అలాగే అంబేడ్కర్ వాదులు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆయణ్ని గుర్తు చేసుకుంటున్నారు



# ఏపీ పోలీసులకు తీపికబురు..

## ఇకపై పుట్టినరోజు, పెళ్లిరోజున ప్రత్యేక సెలవు

**ఏప్రిల్ 14(ప్రజావినికిడి):**
విధి నిర్వహణలో నిరంతరం తలమునకలై ఉండే ఏపీ పోలీసులకు రాష్ట్ర ప్రభుత్వం ఒక తీపికబురు అందించింది. పండగలు, పబ్బాలకు దూరంగా, కుటుంబ వేడుకలకు హాజరుకాలేక తీవ్రమైన ఒత్తిడితో పనిచేసే సిబ్బందికి ఊరటనిచ్చేలా కీలక నిర్ణయం తీసుకుంది. పోలీసులు తమ వ్యక్తిగత జీవితానికి ప్రాధాన్యత ఇచ్చేలా, వారి పుట్టినరోజు, వివాహ వార్షికోత్సవం రోజున ప్రత్యేక సెలవు మంజూరు చేయాలని డీజీపీ కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది. కానిస్టేబుల్ స్థాయి నుంచి ఉన్నతాధికారుల వరకు అన్ని ర్యాంకుల వారికి ఈ నిబంధన వర్తిస్తుందని స్పష్టం చేశారు.



ఈ మేరకు రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా అన్ని జిల్లాల ఎస్పీలకు, పోలీస్ విభాగాల అధిపతులకు ఆదేశాలు పంపారు. అత్యవసర పరిస్థితులు తలెత్తితే తప్ప, సిబ్బంది కోరిన వెంటనే ఈ ప్రత్యేక సెలవును మంజూరు చేయాలని ఆయన స్పష్టంగా సూచించారు. ఈ విషయంలో ఎలాంటి జాప్యం జరగకూడదని, సెలవు మంజూరు చేయడం తప్పనిసరి అని ఆదేశాల్లో పేర్కొన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసులు తమ కుటుంబ సభ్యులతో గడిపే సమయం చాలా తక్కువగా ఉంటుంది. ఈ నేపథ్యంలో వారి జీవితంలో ముఖ్యమైన ఈ రెండు రోజుల్లోనైనా కుటుంబంతో సంతోషంగా గడిపేందుకు ఈ నిర్ణయం దోహదపడుతుందని ప్రభుత్వం భావిస్తోంది. ఈ ప్రత్యేక సెలవుల ద్వారా సిబ్బంది మానసికంగా ఉల్లాసం పొంది, విధుల్లో మరింత ఉత్సాహంగా పాల్గొంటారని ఉన్నతాధికారులు ఆశిస్తున్నారు. ప్రభుత్వ నిర్ణయంపై పోలీస్ సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**పెన్షనర్లకు కొత్త నిబంధన**

మరోవైపు పదవీ విరమణ చేసిన ప్రభుత్వ ఉద్యోగుల పెన్షన్ ప్రతిపాదనలకు సంబంధించి ప్రభుత్వం కీలక మార్పులు చేసింది. ఇప్పటివరకు కొనసాగుతున్న ఫిజికల్ (మాన్యువల్) పద్ధతిలో పెన్షన్ ప్రతిపాదనలను సమర్పించేందుకు ఈ నెల 30వ తేదీ వరకు మాత్రమే అవకాశం కల్పించారు. మే 1వ తేదీ నుంచి రిటైర్డ్ ఉద్యోగులు తప్పనిసరిగా 'నిధి' పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లో మాత్రమే తమ దరఖాస్తులను సమర్పించాలని ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి పీయూశ్ కుమార్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు

# ఓవర్ లోడ్ వాహనాలకు కొత్త రూల్స్...

**ఏప్రిల్ 14(ప్రజావినికిడి):**
జాతీయ రహదారులపై పరిమితికి మించి బరువుతో (ఓవర్‌లోడ్) ప్రయాణించే వాహనాలపై కేంద్ర ప్రభుత్వం ఉక్కుపాదం మోపింది. రహదారుల భద్రతను పెంచడం, మౌలిక సదుపాయాలను కాపాడటమే లక్ష్యంగా కీలక సవరణలు చేసింది. ఈ మేరకు 'జాతీయ రహదారుల రుసుము (రేట్ల నిర్ధారణ, సేకరణ) నాలుగో సవరణ నిబంధనలు, 2026'ను కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ నోటిఫై చేసింది. ఈ కొత్త నిబంధనలు ఏప్రిల్ 15 నుంచి దేశవ్యాప్తంగా అమల్లోకి రానున్నాయి. వాహనదారులు నిర్దేశిత బరువు పరిమితులను కచ్చితంగా పాటించేలా చూడటం, తద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించడం ఈ సవరణల ప్రధాన ఉద్దేశం.



### కొత్త ఫీజుల విధానం ఇదే

సవరించిన నిబంధనల ప్రకారం, ఓవర్‌లోడ్ వాహనాలకు వాటి అదనపు బరువు శాతం ఆధారంగా రుసుము విధిస్తారు. వాహనం అనుమతించిన బరువు (గ్రాస్ వెహికల్ వెయిట్ - +ఎజ) కన్నా 10 శాతం వరకు అదనపు బరువు ఉంటే ఎలాంటి ఓవర్‌లోడ్ ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదు. అయితే, 10 శాతం నుంచి 40 శాతం వరకు అదనపు బరువుతో పట్టుబడితే, టోల్ ప్లాజా వద్ద వసూలు చేసే బేస్ టోల్ రేటుకు రెట్టింపు రుసుమును ఓవర్‌లోడ్ ఫీజుగా చెల్లించాలి.

ఒకవేళ అదనపు బరువు 40 శాతానికి మించి ఉంటే, ఆ వాహనానికి బేస్ రేటుకు ఏకంగా నాలుగు రెట్లు అధికంగా ఫీజు వసూలు చేస్తారు. ఈ భారీ రుసుములు వాహనదారులను నిబంధనలు పాటించేలా ప్రోత్సహిస్తాయని ప్రభుత్వం భావిస్తోంది.

### టెక్నాలజీతో పారదర్శక అమలు

ఈ ఓవర్‌లోడ్ రుసుముల వసూలు ప్రక్రియను పూర్తిగా సాంకేతికతతో అనుసంధానించారు. టోల్ ప్లాజాల వద్ద ఏర్పాటు చేసిన సర్టిఫైడ్ బరువు తూనిక యంత్రాల (ఔ×వీ - వే-ఇన్-మోషన్) ద్వారానే ఓవర్‌లోడ్‌ను నిర్ధారిస్తారు. ఒకవేళ ఏదైనా టోల్ ప్లాజా వద్ద ఈ తూనిక సౌకర్యం అందుబాటులో లేకపోతే, ఆ వాహనంపై ఎలాంటి ఓవర్‌లోడ్ ఫీజు విధించరు. ఓవర్‌లోడ్ రుసుమును కేవలం ఫాస్టాగ్ ద్వారా మాత్రమే వసూలు చేయాలని నిబంధనల్లో స్పష్టంగా పేర్కొన్నారు. నగదు చెల్లింపులకు ఆస్కారం లేదు. అంతేకాకుండా, నిబంధనలు ఉల్లంఘించిన వాహనాల వివరాలను జాతీయ వాహన రిజిస్టర్ (వాహన్) పోర్టల్‌లో నమోదు చేస్తారు. ఇది వాహనంపై శాశ్వత రికార్డుగా ఉంటుంది.

ఈ నిబంధనలు ప్రారంభం కావడానికి ముందు అమలులో ఉన్న కొన్ని ప్రైవేట్ పెట్టుబడి ప్రాజెక్టులకు ఈ సవరణలు వర్తించవు. అయితే, ఆయా కన్సెషనర్లు అంగీకరిస్తే సవరించిన నిబంధనలను స్వీకరించవచ్చు. చెల్లుబాటు అయ్యే ఫాస్టాగ్ లేకుండా జాతీయ రహదారుల్లోకి ప్రవేశించే వాహనాలపై ఇప్పటికే ఉన్న నిబంధనల ప్రకారం చర్యలు వర్తిస్తాయి. ఈ కొత్త విధానం ద్వారా నిబంధనల అమలు మెరుగుపడటమే కాకుండా, ఓవర్‌లోడ్ వల్ల దెబ్బతింటున్న రహదారులను కాపాడవచ్చని, సరుకు రవాణాను మరింత సురక్షితంగా, సమర్థవంతంగా మార్చవచ్చని ప్రభుత్వం ఆశిస్తోంది.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక





# నివేదా పేతురాజ్ సెకండ్ ఇన్నింగ్స్ : కెరీర్‌పై మళ్లీ ఫోకస్

గతంలో రజిత్ ఇబ్రాన్‌తో ప్రేమలో పడ్డ నివేదా తాజాగా మరో అమ్మాయితో నిశ్చితార్థం చేసుకున్న రజిత్ మళ్లీ సినిమాల్లో బిజీ కావాలనుకుంటున్న నివేదా 'మెంటల్ మదిలో', 'చిత్రలహరి' వంటి చిత్రాలతో టాలీవుడ్‌లో గుర్తింపు తెచ్చుకున్న నివేదా పేతురాజ్, వ్యక్తిగత కారణాలతో సినిమాలకు విరామం ఇచ్చి ఇప్పుడు మళ్లీ కెరీర్‌పై దృష్టి సారించింది. ఒకప్పుడు వరుస అవకాశాలతో బిజీగా ఉన్న ఈ నటి, బిజినెస్ మేన్ రజిత్ ఇబ్రాన్‌తో ప్రేమలో పడి 2023లో వెండితెరకు దూరమయింది. పెళ్లి చేసుకోబోతున్నట్టు ఇద్దరూ హింట్ కూడా ఇచ్చారు. ఈ తరుణంలో మనస్పర్థల కారణంగా వీరిద్దరూ విడిపోయారు. తాజాగా రజిత్ మరో అమ్మాయితో నిశ్చితార్థం చేసుకోవడంతో, నివేదా తన గతాన్ని వదిలేసి మళ్లీ సినిమాల్లో బిజీ అవ్వాలని నిర్ణయించుకుంది. గతంలో స్టార్ హీరోలతో నటించిన నివేదా... ఇప్పుడు కథలో ప్రాధాన్యత ఉన్న ఎలాంటి పాత్రనైనా (క్యారెక్టర్ రోల్స్) చేయడానికి సిద్ధమని మేకర్స్‌కు సందేశాలు పంపుతున్నట్టు సమాచారం.

ప్రేమ కోసం, ఎదుగుతున్న కెరీర్‌ను పణంగా పెట్టిన నివేదా పరిస్థితిని చూసి నెటిజన్లు సానుభూతి వ్యక్తం చేస్తున్నారు. ప్రతిభ ఉన్న నటి కాబట్టి ఆమెకు మంచి కమ్‌బ్యాక్ లభిస్తుందని అభిమానులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



# టాక్సిస్ వాయిదా ర్యూమర్స్‌కు చెక్

'టాక్సిక్' కొన్ని రోజులుగా వార్తల్లో నిలుస్తున్న విషయం తెలిసిందే. యశ్ హీరోగా గీతూ మోహన్‌దాస్ దర్శకత్వంలో రానున్న ఈ సినిమా మరోసారి వాయిదా పడనుందని జోరుగా ప్రచారం జరుగుతోంది. తాజాగా ఈ వార్తలను టీమ్ ఖండించింది. అనుకున్న షెడ్యూల్ ప్రకారం జూన్ 4నే సినిమా విడుదల అవుతుందని స్పష్టంచేసింది. ఈ సినిమాను అంతర్జాతీయ స్థాయిలో ప్రచారం చేయడానికి కూడా సిద్ధమైనట్లు తెలిపింది. నిర్మాత నమిత్ మల్హోత్రాతో కలిసి యశ్ ప్రచారం మొదలుపెట్టారు. అమెరికాలో జరుగుతోన్న సినిమాకాన్ కార్యక్రమానికి హాజరుకానున్నారు. 'టాక్సిక్'తో పాటు ఆయన మరో చిత్రం 'రామాయణ' గురించి కూడా ఈ కార్యక్రమంలో మాట్లాడనున్నారు. దీంతో యశ్ టాక్సిక్ వాయిదా వార్తలకు చెక్ పడింది. ఇందులో అయిదుగురు హీరోయిన్లు కీలక పాత్రలు పోషిస్తున్నారు. నదియా పాత్రలో కియారా కనిపించనుండగా హ్యూమా ఖురేషీ ఎలిజిబెత్‌గా, నయనతార గంగ పాత్రలో, రెబెకాగా తారా సుతారియా అలరించనున్నారు. మెలిసా అనే పాత్రలో రుక్మిణి వసంత్ ఆకట్టుకోనున్నారు.

# రూటు మార్చిన ఎంఎస్ రాజు

ఒక్కడు', 'వర్షం', 'నువ్వొస్తానంటే నేనొద్దంటానా' వంటి క్లాసిక్ చిత్రాలతో తెలుగు ప్రేక్షకులను ఉర్రూతలూగించిన అగ్ర నిర్మాత, దర్శకుడు ఎమ్.ఎస్. రాజు మళ్లీ మెగాఫోన్ పడుతున్నారు. ఈసారి ఆయన ఎవరూ ఊహించని విధంగా పూర్తిస్థాయి హారర్ థ్రిల్లర్ జోనర్‌తో మన ముందుకు రాబోతున్నాడు. ఆసక్తికరమైన ట్యాగ్‌లైన్‌తో అనౌన్స్ అయిన ఈ సినిమాకు సంబంధించి బుధవారం ఏప్రిల్ 15న ఉదయం 10:20 గంటలకు టైటిల్ మరియు ఫస్ట్ లుక్‌ను అధికారికంగా విడుదల చేయబోతున్నారు మేకర్స్. ఇటీవల విడుదలైన ప్రమోషనల్ వీడియోలో ఇద్దరు దొంగలు ఎమ్.ఎస్. రాజు ఆఫీస్‌లోకి ప్రవేశించి ఆయన పాత సినిమాల పోస్టర్లను చూస్తూ ఆనందపడటం, చివరగా కొత్త ప్రాజెక్ట్ పోస్టర్‌ను చూసి గజగజ వణికిపోవడం వంటి దృశ్యాలు సినిమాపై భారీ అంచనాలను పెంచేశాయి. శ్రీ ఆదివరాహ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రూపొందుతున్న ఈ చిత్రం డార్క్ ఫోర్సెస్ మరియు డెడ్లీ సీక్రెట్స్ నేపథ్యంలో సాగుతూ ప్రేక్షకులకు కొత్త అనుభూతిని ఇస్తుందని సినీ వర్గాలు చెబుతున్నాయి. టాలీవుడ్ సీనియర్ మేకర్ హారర్ జానర్‌లో చేస్తున్న ఈ ప్రయోగం ఎలాంటి సంచలనం సృష్టిస్తుందో చూడాల్సిందే.




# డ్రాగన్ లో ఆలియా భట్ ?

జూనియర్ ఎన్టీఆర్, దర్శకుడు ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో రాబోతున్న సినిమాపై భారీ అంచనాలు నెలకొన్న విషయం తెలిసిందే. ప్రస్తుతానికి 'డ్రాగన్' అనే వర్కింగ్ టైటిల్‌తో రాబోతున్న ఈ సినిమాలో బాలీవుడ్ స్టార్ హీరోయిన్ ఆలియా భట్ ఒక కీలక పాత్రలో నటించబోతున్నట్లు సమాచారం. గతంలో రాజమౌళి తెరకెక్కించిన 'ఆర్ఆర్ఆర్ చిత్రంలో తారక్, ఆలియా కలిసి నటించి మెప్పించగా, మరోసారి ఈ జంట వెండితెరపై కనిపించబోతుండటం అభిమానుల్లో ఉత్సాహాన్ని నింపుతోంది. ఈ సినిమాలో ఆలియా భట్ కేవలం గ్లామర్ పాత్రకే పరిమితం కాకుండా, కథను మలుపు తిప్పే ప్రాధాన్యత ఉన్న పాత్రలో కనిపిస్తారని సమాచారం. ఇప్పటికే కన్నడ నటి రుక్మిణి వసంత్ ఈ చిత్రంలో కథానాయికగా ఎంపికైనట్లు ప్రచారం జరుగుతుండగా, ఆలియా కూడా చేరితే సినిమాలో ఇద్దరు హీరోయిన్లు ఉండే అవకాశం ఉంది. దర్శకుడు ప్రశాంత్ నీల్ ఇప్పటికే ఆలియాను సంప్రదించారని, దానికి ఆమె సానుకూలంగా స్పందించారని టాక్ నడుస్తోంది, అయితే దీనిపై చిత్ర యూనిట్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమా కోసం ఎన్టీఆర్ ప్రత్యేకంగా 'కలరిపయట్టు' వంటి మార్షల్ ఆర్ట్స్‌లో శిక్షణ పొందుతున్నారు. ప్రశాంత్ నీల్ మార్క్ హై-వోల్టేజ్ యాక్షన్‌కు ఆలియా వంటి టాలెంటెడ్ నటి తోడైతే, ఈ పాన్-ఇండియా చిత్రం బాక్సాఫీస్ వద్ద సరికొత్త రికార్డులు సృష్టించడం ఖాయమని విశ్లేషకులు భావిస్తున్నారు.

-----



# తొలిసారి అలాంటి పాత్ర చేస్తున్నా

## : 'లీసా'పై అనన్య ఆసక్తికర వ్యాఖ్యలు

టాలీవుడ్ యువ నటి అనన్య నాగళ్ల ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'లీసా'. జవహర్ లాల్ రాజు దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్‌ను, టైటిల్‌ను నిన్న హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో చిత్ర బృందం విడుదల చేసింది. ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం చివరి దశలో ఉంది. ఈ సందర్భంగా అనన్య నాగళ్ల మాట్లాడుతూ, కథ విన్న వెంటనే ఈ సినిమా చేయడానికి అంగీకరించానని తెలిపారు. "ఒక నటిగా నా పాత్రకు ప్రాధాన్యత ఉందా, కొత్తగా ఏం చేయగలను అని ఆలోచిస్తాను. 'లీసా'లో నా పాత్ర చాలా వైవిధ్యంగా అనిపించింది. హీరోయిన్లకు ఇలాంటి పవర్‌ఫుల్ పాత్రలు దొరకడం చాలా అరుదు. అందుకే వెంటనే గ్రీన్ సిగ్నల్ ఇచ్చాను" అని ఆమె వివరించారు. ఈ సినిమా తన కెరీర్‌లో కచ్చితంగా గుర్తుండిపోయే చిత్రంగా నిలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

సినిమాటోగ్రాఫర్ సతీష్ రెడ్డి అందించిన విజువల్స్ గురించి ఆమె ప్రత్యేకంగా ప్రస్తావించారు. "గతంలో నేను నటించిన ఏ సినిమా విజువల్స్ చూసి కూడా ఇంతలా ఎగ్జైట్ కాలేదు. ఆయన పనితనం చూశాక నటిగా ఇంకా బాగా చేయాలనే స్ఫూర్తి కలిగింది," అని అనన్య కొనియాడారు. తెల్లవారుజాము వరకు షూటింగ్ చేస్తూ చిత్ర బృందం ఎంతో కష్టపడిందని ఆమె గుర్తుచేసుకున్నారు.






# హై జవానీ తో ఇష్క్ హోనా హై' పస్ట్ లుక్ విడుదల

బాలీవుడ్ నటుడు వరుణ్ ధావన్, మృణాల్ ఠాకూర్ మరియు పూజా హెగ్డే ప్రధాన పాత్రల్లో నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ బాలీవుడ్ చిత్రం 'హై జవానీ తో ఇష్క్ హోనా హై' . ఈసినిమా నుంచి ఫస్ట్ లుక్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. ఈ ఫస్ట్ లుక్ చూస్తుంటే ట్రయాంగిల్ లవ్ స్టోరీ అని తెలుస్తుంది. లెజెండరీ దర్శకుడు డేవిడ్ ధావన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న 46వ చిత్రమిది. ఆయన తన కుమారుడు వరుణ్ ధావన్‌తో కలిసి మరోసారి మ్యాజిక్ చేయడానికి సిద్ధమయ్యారు. టిప్స్ ఫిలిమ్స్ అధినేత రమేష్ తౌరానీ, మాక్సిమిలియన్ ఫిలిమ్స్ తో కలిసి ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా.. మే 22న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613